Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699


# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU


ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 135 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

బుధవారం, 3 - 12 - 2025

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## ఎన్నికల సంస్కరణలపై వచ్చే వారంలో చర్చ.. కేంద్రం, విపక్షాల మధ్య కుదిరిన అంగీకారం



**న్యూఢిల్లీ:** పార్లమెంటు శీతాకాల సమావేశాల రెండోరోజైన మంగళవారం కూడా పార్లమెంటులో 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్'పై విస్తృత చర్చకు ప్రతిపక్షాలు పట్టుబట్టంతో తలెత్తిన ప్రతిష్టంభనకు ఎట్టకేలకు తెరపడింది. కేవలం ఎస్ఐఆర్ పైనే కాకుండా ఎన్నికల సంస్కరణలపై విస్తృత చర్చకు తాము సిద్ధంగా ఉన్నట్టు కేంద్రం ఇప్పటికే స్పష్టం చేసింది. అయితే ఎస్ఐఆర్‌పై వెంటనే చర్చ జరగాలని ఉభయసభల్లోనూ విపక్షాలు పట్టుబడుతున్నాయి. చర్చకు తాము సిద్ధమేనని, అయితే గడువు పెట్టవద్దని విపక్షాలను కేంద్రం కోరింది. బీఏసీలో నిర్ణయించిన ప్రకారం 'వందేమాతరం'పై తొలుత చర్చ జరగాలని, ఆ తర్వాత అన్ని ముఖ్యమైన అంశాలపైనా చర్చించవచ్చని ప్రభుత్వం సూచించింది. ఈనెల 7వ తేదీతో వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నందున దీనిపై తొలుత చర్చించేందుకే తాము ప్రాధాన్యత ఇస్తున్నట్టు వివరించింది.

**ఫ్లోర్ లీడర్లతో సమావేశం**

కాగా, ఫ్లోర్ లీడర్లతో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మధ్యాహ్నం 3.30 గంటలకు సమావేశం జరిపారు. వచ్చే వారంలో ఎన్నికల సంస్కరణలపై చర్చ చేపట్టేందుకు కేంద్రం ఈ సమావేశంలో అంగీకరించింది. ఆ ప్రకారం ఈనెల 8వ తేదీ సోమవారంనాడు తొలుత 'వందేమాతరం'పై చర్చ జరుగుతుందని, 9–10 తేదీల్లో ఎన్నికల సంస్కరణలపై చర్చ ఉంటుందని తెలిసింది.

## కూటమిపై అసత్య ఆరోపణలు చేశారో.. ఇక ఊరుకునేది లేదు

### - జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం

**అనంతపుపురం, (రాజధాని వార్తలు):** కూటమి నాయకులపై అసత్య ఆరోపణలు చేయాలని చూస్తే సహించేది లేదని వైసీపీ నాయకులు, జగన్ సొంత పత్రికపై జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆయన పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...జగన్ సొంత మీడియా గ్రామాల్లో కక్షలు, కార్పాణ్యాలు రేపుతూ చిచ్చు పెడుతోందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వానికి మంచిపేరు వస్తోందని, ఎలాగైనా ప్రజల్లో ప్రభుత్వాన్ని అబాసు పాలుచేయాలని పత్రికను అడ్డుపెట్టుకుని వైసీపీ నాయకులు కుటి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. సోషల్ మీడియాలో వైసీపీకి చెందిన సైకోలను పెట్టుకుని అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. మండలంలోని రేగాటిపల్లి. పంచాయతీ ముచ్చురామి గ్రామంలో మామిడిచెట్లు ఎవరో కొట్టి వేస్తే అనవసరంగా జనసేన కార్యకర్తలపై నిందలు వేయడం దారుణమన్నారు. ఇప్పటికైనా అవాస్తవాలు రాయడం మానుకోవాలని హెచ్చరించారు.



## జగన్‌పై ఎమ్మెల్యే ఫైర్.. రూ. వెయ్యి పెంచేందుకు ఆయనకు ఐదేళ్లు పట్టింది



**అనంతపుపురం, (రాజధాని వార్తలు):** ఏడాదిలో నగర రూపురేఖలు మార్చేస్తామని, అందుకు ప్రణాళికను అమలు చేయబోతున్నామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. 38వ డివిజన్‌లోని విద్యారణ్య పాఠశాల వద్ద రూ.39 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని భూమి పూజ చేశారు. అలాగే 27వ డివిజన్‌లో రూ.70 లక్షలతో పూర్తి చేసిన అశోక్‌నగర్ మెయిన్ రోడ్డును శిలాఫలకం ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదన్నారు. కూటమి వచ్చాక నగరంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు. గుంతల రోడ్లను బాగు చేస్తూ.. మురుగు కాలవల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. ఏడాదిలోపు నగర రూపురేఖలు మార్చే ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, ఎస్ఈ రాజశేఖర్, ఈఈ షాకీర్, ఎంపీడీఓ దివాకర్, మాంసాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్ నాయుడు, వీర శైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ స్వప్న, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, మాజీ కార్పొరేటర్ బల్లాపల్లవి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు గాజుల ఆదెన్న, భావన, రాష్ట్ర కార్యదర్శులు ఆదినారాయణ, రాయల్‌మురళి, సుధాకర్‌నాయుడు, నెట్టెం బాలకృష్ణ, బీజేపీ నాయకుడు లలిత్‌కుమార్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, ఉపాధ్యక్షుడు రమేష్, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు భవానీ రవికుమార్, పీఎల్ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, కడియాల కొండన్న, పరమేశ్వర్, శివ, పవన్‌తోపాటు నాయకులు పాల్గొన్నారు.

**విధుల్లోకి తీసుకోవాలని వినతి**


నగర పాలక సంస్థలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న కార్మికులను వయో పరిమితి సాకుతో తొలగించడం దారుణమని, తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఎస్సీ మున్సిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు అజయ్‌బాబు డిమాండ్ చేశారు. ఆర్అండ్‌బీ అతిథిగృహంలో ఎమ్మెల్యేని కలిసి వినతి పత్రం అందజేశారు. అసోసి యేషన్ గౌరవాధ్యక్షుడు తిరుపాలు, ఉపాధ్యక్షులు సురేషబాబు, వెంకటప్ప, చిరంజీవి, ఓబుళేసు, రాఘవ, గంగాధర్, అంజి, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్‌తో గొడవ.. స్కూల్ బస్సుకు నిప్పంటించిన క్లీనర్

**ప్రకాశం జిల్లా, (రాజధాని వార్తలు):** ప్రకాశం జిల్లా అర్ధవీడు మండలంలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. స్కూల్ బస్సుపై క్లీనర్ పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటన అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. అర్ధవీడు మండలం పాపినేని పల్లిలో మంగళవారం ఉదయం ఈ ఘటన జరిగింది. మంగళవారం ఉదయం ఆ స్కూల్ బస్సును నడుపుతున్న డ్రైవర్, క్లీనర్ మధ్య ఏదో విషయమై గొడవ జరిగింది. దీంతో క్లీనర్ తీవ్ర ఆగ్రహానికి గురయ్యాడు. పెట్రోల్ తీసుకొచ్చి బస్సుపై వేసి నిప్పంటించాడు. దీంతో బస్సు మంటల్లో చిక్కుకుని పూర్తిగా కాలిపోయింది. అప్పటికింకా పిల్లలెవరూ బస్సు ఎక్కకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ నభికి మంటలు అంటుకుని స్వల్పంగా గాయాలయ్యాయి.

అతడిని స్థానికులు వెంటనే సమీపంలోని హాస్పిటల్‌కు తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకున్నారు. పెట్రోల్ పోసి నిప్పంటించిన క్లీనర్ గోపాల్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## త్వరలో ఏర్పాటు.. సీఎం చంద్రబాబు కీలక ప్రకటన



**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆర్టీసీకి మరో వెయ్యి ఈవీ బస్సులు వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు ఏపీ ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం సచివాలయంలో విద్యుదుత్పత్తి, పంపిణీలో వ్యయం తగ్గింపుపై అంశాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. 'ప్రభుత్వ భవనాలపై విస్తృత స్థాయిలో సౌర విద్యుత్ ప్రాజెక్టులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలి. ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు మరో ఏడాది ప్రోత్సాహకాలు కొనసాగించాలి. ఆర్టీసీకి త్వరలోనే వెయ్యి ఈవీ బస్సులు వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేయాలి. ఒప్పందాలు చేసుకున్న ప్రాజెక్టులు 60 రోజుల్లో కార్యరూపం దాల్చాలి. విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గించుకునేందుకు ఎంవోయూలు కుదుర్చుకోవాలి. ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఎంవోయూలు చేసుకోవాలి. ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజల్లోనూ విద్యుత్ పొదుపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి' అని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు.

**వైసీపీపై విమర్శలు..**

సమీక్షలో సీఎం చంద్రబాబు గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. విద్యుత్ వ్యవస్థపై గత ప్రభుత్వం చేసిన పనులపై ఆయన మాట్లాడారు. 'అసమర్థ నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని గత పాలకులు అస్తవ్యస్థం చేశారు. పీపీఏ రద్దుతో రూ.9 వేల కోట్ల భారాన్ని వైసీపీ ప్రభుత్వం ప్రజలపై మోపింది. విద్యుత్ వినియోగించకుండానే ప్రజాధనాన్ని కంపెనీలకు చెల్లించింది' అని విమర్శించారు.

**నిధులు విడుదల..**

కర్నూలులోని రాయలసీమ యూనివర్సిటీలో అభివృద్ధి పనులకు ఏపీ ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. రూ.7.92 కోట్ల అదనపు నిధులు విడుదలకు ప్రభుత్వం పరిపాలనా పరమైన ఉత్తర్వులు జారీ చేసింది. రాయలసీమ యూనివర్సిటీలో భవన నిర్మాణాల చెల్లింపులకు నిధులు వెచ్చించాలని సూచించింది. తదుపరి చర్యలు తీసుకోవాలని యూనివర్సిటీ రిజిస్ట్రార్, ఉన్నత విద్యా శాఖను ప్రభుత్వం ఆదేశించింది.

## శ్రీశైలం టోల్‌గేట్ వద్ద రివాల్వర్ కలకలం.. పోలీసుల విచారణ

**నంద్యాల జిల్లా, (రాజధాని వార్తలు):** శ్రీశైలం టోల్‌గేట్ వద్ద రివాల్వర్ కలకలం రేపుతోంది. దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టగా.. ఓ వ్యక్తి నుంచి 9 ఎంఎం పిస్టల్ ఒకటి బయటపడింది. దీంతో సదరు తుపాకీని స్వాధీనం చేసుకున్న పోలీసులు.. విచారణ చేపట్టారు. కాగా.. రివాల్వర్ తీసుకు వచ్చిన వ్యక్తిని మధ్యప్రదేశ్ వాసిగా గుర్తించారు శ్రీశైలం ఆలయ అధికారులు. ఆ రాష్ట్రానికి చెందిన సైబర్ క్రైమ్ ఎస్ఐ అని ఆయన పోలీసులకు చెప్పుకున్నట్టు తెలుస్తోంది. అయితే.. ఈ ఘటనపై విచారణలో భాగంగా.. సదరు వ్యక్తి నుంచి రివాల్వర్ సహా ఐడెంటిటీ కార్డును స్వాధీనం చేసుకుని విచారణ చేపట్టినట్టు శ్రీశైలం సీఐ ప్రసాదరావు పేర్కొన్నారు.



## ఏపీ రీ సర్వే ప్రాజెక్టుకు, గురుకులాలకు నిధులు మంజూరు




**ఇంటర్నెట్ డెస్క్:** భూముల రీసర్వే, గురుకుల పాఠశాలలకు నిధులు మంజూరు చేస్తూ ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది రీ–సర్వే పట్టాదారు పాస్‌పుస్తకాలు, అంబేద్కర్ గురుకులాలకు అదనపు నిధులు విడుదల చేసింది. రైతుల సంక్షేమంతోపాటు విద్యారంగాన్నీ మరింత బలోపేతం చేసే దిశగా ఈ రెండు ముఖ్యమైన ఆర్థిక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రంలో భూముల రీ–సర్వే ప్రాజెక్టుకు రూ.12 కోట్ల అదనపు నిధుల విడుదలకు ప్రభుత్వం పరిపాలనా అనుమతి ఇచ్చింది. ఈ నిధులు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 22 లక్షల మంది రైతులకు పట్టాదారు పాస్‌బుక్కుల ముద్రణకు ఉపయోగపడతాయి. ఫేజ్–1 నుంచి ఫేజ్–4 వరకు రీ–సర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులకు పాస్‌బుక్కులు జారీ చేయ్యనున్నారు. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. దీనికి సంబంధించి తదుపరి చర్యలు తీసుకోవాలని సీసీఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్య దర్శిని ప్రభుత్వం ఆదేశించింది. అలాగే, విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులాలకు రూ.39 కోట్ల అదనపు నిధులు మం జూరు చేసింది. పెండింగ్‌లో ఉన్న 135 పనులు.. వీటిలో తరగతి గదులు, హాస్టల్ భవనాల నిర్మాణం, నూతన భవనాల నిర్మాణం మొదలైనవి పూర్తి చేయడానికి ఈ నిధులు వినియోగించనున్నారు. సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం.ఎం.నాయక్ ఈ మేరకు ఉత్తర్వులు విడుదల చేశారు. రైతుల ఆస్తి హక్కుల భద్రతకు, గిరిజన–దళిత విద్యార్థుల మెరుగైన విద్యా వసతులకు ఈ రెండు నిర్ణయాలు దోహదపడతాయి.

## పరిశ్రమల సృష్టికర్త చంద్రబాబు

### - అర్హులకు పక్కా గృహాలు మంజూరు చేస్తాం - రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**అనంతపుపురం, (రాజధాని వార్తలు):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశ్రమల సృష్టికర్త అని బీసీ సంక్షేమ, చేనేత జౌళిశాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. రొద్దం మండలంలోని సానిపల్లిలో వృద్ధులు, వికలాంగులకు ఇంటింటికి వెళ్లి పింఛన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతినెలా ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందిస్తున్నామని పేర్కొన్నారు. కియాలాంటి పరిశ్రమలో వేలాది మంది నిరుద్యోగులు ఉపాధి పొందుతున్నారని తెలిపారు. ఎంఎసఎంఈలతో రాష్ట్రానికి కుప్పలు తెప్పలుగా పరిశ్రమలు వస్తున్నాయన్నారు. కార్యక్రమంలో పెనుకొండ ఆర్డీఓ ఆనంద్‌కుమార్, డీఆర్‌డీఏ పీడీ నరసయ్య పాల్గొన్నారు.

**ఫిర్యాదుల స్వీకరణ..**

గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు మంజూరు చేస్తామనీ మంత్రి సవిత అన్నారు. సోమవారం రొద్దంలోని వెలుగు కార్యాలయంలో డివిజన్ స్థాయి ఫిర్యాదుల దినోత్సవం నిర్వహించారు. ప్రజా సమస్యలపై వందలాది మంది తరలి రాగా మంత్రి ప్రతి ఒక్కరి సమస్య వింటూ సంబందిత శాఖాధికారులతో సమస్యకు పరిష్కారం చూపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఆనంద్ కుమార్, డీఆర్‌డీఏ పీడీ నరసయ్య, తహసీల్దార్ ఉదయశంకర్ రాజు, ఎంపీడీఓ ఆనంద్ ప్రసాద్, టీడీపీ నాయకులు మాధవ నాయుడు, వెంకటరామి రెడ్డి, వీరాంజనేయులు, హరీష్, పవన్, శ్రీనాథ్‌చౌదరి, అరుణ్‌కుమార్ రెడ్డి, అశ్వత్థనారాయణ, తిరుపాల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# గీత కులాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట - గుంటూరు 1 ఎమ్మెల్యే నజీర్ అహ్మద్






**గుంటూరు, (రాజధాని వార్తలు):** గీత కులాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని గుంటూరు 1 ఎమ్మెల్యే మహ్మద్ నజీర్ అహ్మద్ చెప్పారు. రాజకీయ, ఆర్థిక, విద్యా రంగాలలో బీసీల అభ్యున్నతి కోసం తెలుగుదేశం వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు పునాదులు వేశారని, అదే స్ఫూర్తితో టిడిపి జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత లోకేష్ బీసీల సంక్షేమం కోసం పాటుపడుతున్నారని చెప్పారు. గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో సోమవారం నాడు గీత కులాల సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ మహాసభ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో విచ్చలవిడిగా దాడులు జరిగాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తన అక్కను వేధిస్తున్నారని నిలాదీస్తే అమర్నాథ్ గౌడ్ అనే బాలుడుని సజీవ దహనం చేశారని, జై జగన్ అనేందుకు నిరాకరించిన తెలుగు దేశం బిసి కార్యకర్త తోట చంద్రయ్య కుటుంబాన్ని పాశవికంగా గొంతు కోసి హత్య చేశారని నజీర్ అహ్మద్ గుర్తు చేశారు. బీసీలు ఐక్యతతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ.. గీత కులాల సంక్షేమానికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. నాడు ఎన్టీఆర్, నేడు చంద్రబాబు బిసిల ప్రగతి కోసం అనేక చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. స్థానిక సంస్థలలో నాడు బీసీలకు ఎన్టీఆర్ 24 శాతం రిజర్వేషన్స్ కల్పిస్తే చంద్రబాబు వాటిని 34 శాతానికి పెంచారని చెప్పారు. శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు మాట్లాడుతూ.. గీత కులాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మద్యం షాపులు, బార్ లైసెన్సుల కేటాయింపులో గీత కులాలకు కూటమి ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్స్ కల్పించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కల్లుగీత కార్మికులకు ఎక్సయిజ్ శాఖ ఇచ్చే గుర్తింపు కార్డులను ఆన్ లైన్ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని, వృత్తి నిర్వహణలో గాయపడిన కార్మికులకు సకాలంలో వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని, మరణించిన వారికి తక్షణమే ఎక్స్‌గ్రేషియా తక్షణమే చెల్లించాలని గీత కులాల మహాసభ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది. కల్లుగీత కార్పొరేషన్‌ను నీరా కార్పొరేషన్‌తో కలిపి ఏర్పాటు చేసి వృత్తిదారులు వ్యాపారం చేసుకునేందుకు రూ. 1000 కోట్లు నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరింది. నీరా, టాడి ఉత్పత్తుల అధ్యాయనానికి ఒక కమిటీని వేసి తెలంగాణా, కేరళ, బీహార్ రాష్ట్రాలలో అమలు జరుపుతున్న తీరును పరిశీలించాలని మహాసభ విజ్ఞప్తి చేసింది. 2003లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ మిగులు భూములలో తాటి, ఈత వనాల పెంపకాన్ని ప్రోత్సాహించారని పేర్కొంది. ఇప్పుడు కూడా ఆ విధంగా కోస్తా ప్రాంతంలో తాటి, రాయలసీమలో ఈత వనాలను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని మహాసభ ప్రభుత్వాన్ని కోరింది. రాష్ట్ర ఈడిగ సంఘం అధ్యక్షులు మేకల వేణుగోపాల్, రాష్ట్ర యాత సంఘం అధ్యక్షులు అంగటి రాము, శ్రీశయన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోడ అప్పారావు, గీత కులాల సంక్షేమ సంఘం నాయకులు కంచర్ల వెంకటేశ్వరరావు, పేరం ఆదివిష్ణు, వీరవల్లి శ్రీనివాస్, వీరమల్లు సూరిబాబు, కంచర్ల కోటయ్య, జంపన సుధాకర్, యేమినీడి లక్ష్మి శైలజ తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు గీత కులాల ప్రతినిధులు గుంటూరు నగరంలో భారీ ప్రదర్శన నిర్వహించారు.

# జర్నలిస్టుల సంక్షేమ పథకాలను తక్షణమే పునరుద్ధంచండి

## - ఏ.పి.ఎం.పి.ఏ.రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరాం యాదవ్ డిమాండ్

**ఏలూరు, (రాజధాని వార్తలు):** గత ప్రభుత్వాల హయాంలో ఉన్న జర్నలిస్టు సంక్షేమ పథకాలను తక్షణమే పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఏ.పి.ఏం.పి.ఏ.) రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీ రామ్ కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఏలూరు జిల్లా కన్వీనర్ మెరుగు మువ్వల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో శ్రీ రామ్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ప్రతి రోజు అనేక జీ.ఓ.లను విడుదల చేస్తున్న ప్రభుత్వం, ప్రజలకు ప్రభుత్వంకు వారధిగా నిలుస్తూ సమాజ శ్రేయోభిలాషులైన జర్నలిస్టుల సంక్షేమంలో మాత్రం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల భద్రత కోసం ఇవ్వవలసిన అక్రిడేషన్, జర్నలిస్టులో అబద్ధత భావాన్ని పెంచే విధంగా తయారైందని పేర్కొన్నారు. గతంలో



ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న జర్నలిస్టులకు కొత్తగా అక్రిడిటేషన్ ఇవ్వలేకపోవటం ప్రభుత్వ నిర్లక్ష్యంకు నిదర్శనంగా ఉందన్నారు. మీడియా అక్రిడిటేషన్ జీ.ఓ. ఇచ్చిన ఆరు నెలల తర్వాత నోటిఫికేషన్ విడుదల చేసి నేటికి ఇవ్వలేక తీవ్ర ఆలస్యం చేస్తూ ఉండటం వల్ల వర్కింగ్ జర్నలిస్టులు అభద్రతా భావానికి గురి అవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే జీవోలో ఉన్న తప్పుకుండా సరిచేసి తక్షణమే వర్కింగ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు అందరికీ సులభతరంగా అక్రిడేషన్ మంజురు అయ్యే జీవోలు తగు మార్పు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా గత ప్రభుత్వ హయాంలో ఉన్న జర్నలిస్టు యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీ, సంక్షేమ నిధి తక్షణమే పునరుద్ధదించాలని, జర్నలిస్ట్ హెల్త్ కార్డు పరిమితి రెండు లక్షల నుంచి ఇరవై లక్షలకు పెంచాలని శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడమే కాక ఇంటి నిర్మాణానికి తగు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న జర్నలిస్టులకు పెన్షన్స్ సౌకర్యం అమలు చేస్తున్నారన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ లో 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వర్కింగ్ మీడియా ప్రతినిధులకు 15,000 పెన్షన్ సౌకర్యాన్ని కలిగించాలని ఆయన కోరారు. జర్నలిస్టుల మీద, పత్రిక కార్యాలయాల మీద దాడులు జరుగుతున్న నేపథ్యంలో తక్షణమే మీడియా దాడుల నిరోధక కమిటీని ఏర్పాటు చేయాలని వారు కోరారు. డిసెంబర్ 15 లోపల జర్నలిస్ట్ సంక్షేమ పథకాల పునరుద్ధరణపై విధాన ప్రకటన రాకపోతే ఏ.పి.ఏం.పి.ఏ. ఉద్యమ బాట పడుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఏం.పి. ఏ.జిల్లా కో. కన్వీనర్‌లు నాగబోయిన పేర్రాజు,ఏం.జీవన్ ప్రసాద్ మరియు సీనియర్ గౌరవ సలహాదారులు దాసరి రామచందర రావు, నాయకులు ఎర్లీ పోస్ట్ ఎడిటర్ మిల్టన్ మరియు నాయకులు సతీష్, పళ్లెం అబ్రహం, చప్పిడి వాసు, దాసరి రామచందర్ రావు, టి.నరేష్,పి. సుధాకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# స్నేహపూర్వక పెట్టుబడులకు ఏపీ సరైన గమ్యస్థానం

**- 2 రోజుల పాటు ముంబయిలో జరిగిన 12వ సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్-2025లో పలువురు ఇన్వెస్టర్లతో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి - రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి చలనచిత్ర పరిశ్రమను, పర్యాటకాన్ని ఎలా ఉపయోగించుకోవాలనే అంశంపై ఇన్వెస్టర్లకు దిశానిర్దేశం చేసిన మంత్రి కందుల దుర్గేష్, టూరిజం ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి కాట - చలనచిత్ర నిర్మాణం, పర్యాటక రంగాలలో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పెట్టుబడి అవకాశాలను, కల్పించే ప్రోత్సాహకాలు, రాయితీలపై ఇన్వెస్టర్లకు స్పష్టత - ప్రపంచ పెట్టుబడిదారులతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని, పెట్టుబడులకు ఆహ్వానం పలికిన మంత్రి దుర్గేష్ - రాష్ట్రంలో సాహస, ఆధ్యాత్మిక, తీరప్రాంత , ఫిల్మ్ టూరిజం సర్క్యూట్‌లను అభివృద్ధి చేస్తున్నామని వివరణ - ముగిసిన మంత్రి కందుల దుర్గేష్ ముంబయి పర్యటన**

**అమరావతి, (రాజధాని వార్తలు):** డిసెంబర్ 1, 2 తేదీల్లో ముంబయిలో జరిగిన ప్రతిష్ఠాత్మక 12వ సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్ – 2025 వేదికగా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి చలనచిత్ర, పర్యాటక రంగాలను కీలక సాధనాలుగా వినియోగించుకోవాలని రెండో రోజు మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి కాట తమదైన శైలిలో ఇన్వెస్టర్లకు దిశానిర్దేశం చేసి పెట్టుబడులను ఆహ్వానించారు. తీర ప్రాంతాల నుండి సినీ కారిడార్ల వరకు సంబంధించిన అన్ని రంగాలలో భారతదేశ పర్యాటక, సృజనాత్మక ఆర్థికవ్యవస్థలో కొత్త మార్గాన్ని నిర్దేశించిన ఈ సమ్మిట్‌లో ప్రపంచ పెట్టుబడిదారులతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని, పెట్టుబడిదారులకు స్నేహపూర్వక గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా చలనచిత్ర నిర్మాణం, పర్యాటక రంగాలలో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పెట్టుబడి అవకాశాలను, కల్పించే ప్రోత్సాహకాలు, రాయితీలపై ఇన్వెస్టర్లకు స్పష్టతనిచ్చారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను $2.4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చే స్వర్ణాంధ్ర విజన్ @ 2047 ను పంచుకున్నారు. ఈ ప్రణాళికలో కీలకమైన సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ, డీప్ టెక్నాలజీల పాత్రను వివరించారు. ఏపీ టూరిజం కొత్త పాలసీ 2024–29 ద్వారా ఇన్వెస్టర్లకు అందించే ప్రోత్సాహకాలు, రాయితీలు ప్రత్యేకంగా అక్కడికి వచ్చిన ఇన్వెస్టర్లతో భేటీ అయి వివరించారు. రాష్ట్రంలో సాహస, ఆధ్యాత్మిక, తీరప్రాంత , ఫిల్మ్ టూరిజం సర్క్యూట్‌లను అభివృద్ధి చేయడానికి విశాఖపట్నం, తిరుపతి, గండికోట, రాజమండ్రి, అమరావతి, శ్రీశైలం, అరకు లోయలను యాంకర్ హబ్‌లుగా గుర్తించి అభివృద్ధి చేస్తున్నామని, ఆయా ప్రాంతాల ప్రత్యేకతలను వివరించారు.యానిమేషన్, గేమింగ్, వీఎఫ్ఎక్స్ రంగాలలో గ్లోబల్ లీడర్‌గా ఎదగడానికి, ఏఐ, ఎక్స్ ఆర్ టెక్నాలజీలు మరియు క్లౌడ్ మౌలిక సదుపాయాలలో పెట్టుబడి పెట్టి ఆంధ్రప్రదేశ్‌ను సృజనాత్మక పరిశ్రమల కోసం "ఆంధ్ర వ్యాలీ"గా మారుస్తామని ప్రకటించారు. అదే విధంగా సినిమా షూటింగ్‌ల కోసం అనుమతులను సులభతరం చేసే లక్ష్యంతో కొత్త "సమగ్ర కొత్త ఫిల్మ్ టూరిజం పాలసీ" ని త్వరలో తీసుకురానున్నామని,



ఈ క్రమంలో సినిమా రంగ అభివృద్ధికి పెట్టుబడులు పెట్టి సహకరించాలని కోరారు. రెండో రోజు సమ్మిట్‌లో భాగంగా కూ, బుక్ మై షో ప్రతినిధులు అనిల్ మఖిజా, చిరాగ్ సరైయా, 91 ఫిల్మ్ స్టూడియోస్ వ్యవస్థాపకులు నవీన్ చంద్ర, గగన్ విహార్ స్పేస్ సిటీ మరియు స్పేస్ ఎగ్జిబిషన్ ఫౌండర్ శ్రీకాంత్ కోడెబోయిన, యూఎస్ఏకు చెందిన బ్లూ ఐ సాఫ్ట్ కార్ప్ మరియు బీఈఎస్ స్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులతో, డెల్లా రిసార్ట్స్, డెల్లా అడ్వెంచర్ పార్క్ (ఎంఓయూ భాగస్వామి) ఫౌండర్ జిమ్మి మిస్త్రీ, ఐలైన్ స్టూడియోస్ డైరెక్టర్ డి. రాకేష్ లతో మంత్రి కందుల దుర్గేష్, ఎండీ ఆమ్రపాలి కాట ప్రత్యేకంగా భేటీ అయి చర్చించారు. అదే విధంగా సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రవి కొట్టార్కర్ సినిమా రంగానికి సంబంధించిన పలు ప్రతిపాదనలు మంత్రి దుర్గేష్ దృష్టికి తీసుకువచ్చారు. ఇరువురూ సుదీర్ఘంగా సినిమా రంగం అభివృద్ధిపై చర్చించారు. అనంతరం త్వరలోనే విజయవాడ వచ్చి కలుస్తామని తెలుపగా మంత్రి దుర్గేష్ ఆయనను ఆహ్వానించారు. రెండు రోజుల సమ్మిట్‌లో పలువురు ప్రతినిధులు ఏపీలో స్టూడియోల నిర్మాణం చేపట్టాలని ఆసక్తి చూపారని, ప్రత్యేకించి వైజాగ్ లో డిజిటల్ స్టూడియోల ఏర్పాటుకు యోచిస్తున్నట్లు తెలిపారని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.

త్వరలోనే ఆంధ్రప్రదేశ్ సినిమా రంగ ఇండస్ట్రీ అభివృద్ధి చెందుతుందని మంత్రి దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. రెండు రోజుల ముంబయి పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకున్న మంత్రి కందుల దుర్గేష్ ఏపీకి బయలుదేరారు.

# పేదల సేవే పరమావధిగా జోరువానలోనూ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** వర్షంలో తడుస్తూ పేదల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందించిన మంత్రి ఆనం. జోరు వానను సైతం లెక్కచేయకుండా ప్రజాసేవే పరమావధిగా తమ ఇంటి ముందుకొచ్చిన అభిమాన నేతకు జననీరాజనాలు పలికిన ప్రజలు. సంగం మండలం గాంధీ జన సంఘంలో ప్రతి నెల ఒకటో తేదీన పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పింఛన్లు పంపిణీ చేసి, ప్రజల యోగ క్షేమాలు తెలుసుకున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి.

# రాపూరు – చిట్వేల్ ఘాట్ రోడ్డులో రెండు ఆర్టీసీ బస్సులు ఢీ, తప్పిన పెను ప్రమాదం



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా రాపూరు – చిట్వేల్ ఘాట్ రోడ్డులో పెను ప్రమాదం తప్పింది. 13వ కిలోమీటరు లోయ వద్ద రెండు ఆర్టీసీ బస్సులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ప్రమాద సమయంలో రెండు బస్సుల్లో 65 మందికి పైగా ప్రయాణికులు ఉన్నారు. అదృష్టవశాత్తూ ఎవరికీ గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు, రవాణాశాఖ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఘాట్ రోడ్లో వేగం నియంత్రణపై సూచనలు చేశారు.

# ఢిల్లీలో జీఎంఆర్ సంస్థ సీనియర్ అధికారులతో మంత్రి లోకేష్ భేటీ

## - ఏపీలో ఏవియేషన్ ఎడ్యుసిటీ అభివృద్ధిపై చర్చ



**న్యూఢిల్లీ:** విమానాశ్రయాల రూపకల్పన, నిర్మాణం, నిర్వహణలో అంతర్జాతీయంగా పేరెన్నికగన్న జీఎంఆర్ సంస్థ సీనియర్ అధికారులతో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఢిల్లీలో సమావేశం అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం వద్ద దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ అభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు. ఇందుకు సంబంధించి ఏవియేషన్ ఎడ్యుసిటీ మొత్తం అభివృద్ధి ప్రణాళికను ఈ సందర్భంగా ఖరారు చేశారు. ఈ ఎడ్యుసిటీని జీఎంఆర్ ఎయిర్ పోర్ట్స్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయనున్నారు. విశాఖ ప్రాంతంలో ఏవియేషన్ ఎడ్యుసిటీ అభివృద్ధి ద్వారా విమానయాన, అంతరిక్ష, రక్షణ రంగాల విద్య, శిక్షణలకు హబ్‌గా మారుతుంది. ఇందుకోసం ప్రత్యేక నైపుణ్యం కలిగిన అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలను తీసుకురానున్నారు. ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటు ఉత్తరాంధ్ర ప్రాంతానికి గేమ్ ఛేంజర్‌గా మారడంతో పాటు ఆంధ్రప్రదేశ్ ఏవియేషన్ క్లస్టర్ అభివృద్ధిని వేగవంతం చేయనుంది. ఈ సమావేశంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో పాటు జీఎంఆర్ సంస్థ సీనియర్ అధికారులు ఎస్జీకే కిషోర్, సి.ప్రసన్న, పీయుష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుపాను వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టాన్ని కలిగించింది

## - కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో మంత్రులు లోకేష్, అనిత భేటీ

**న్యూఢిల్లీ:** గతనెల 28, 29 తేదీల్లో మొంథా తుపాను కారణంగా ఉధృతంగా వీచిన గాలులు, భారీ వర్షపాతం, వరదలు అనేక గ్రామాలు, వ్యవసాయ భూములను తీవ్రంగా ప్రభావితం చేశాయని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్, హోంమంత్రి అనిత తెలిపారు. న్యూఢిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో మంత్రి లోకేష్... హోం మంత్రి అనితతో కలిసి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మొంథా తుపాను నష్టాన్ని వివరిస్తూ... ఈ తుఫాను మొత్తం 24 జిల్లాల్లోని 443 మండలాల పరిధిలో 3,109 గ్రామాలను ప్రభావితం చేసింది. సుమారు 9.53 లక్షల మంది ప్రజలు నష్టాన్ని చవి చూశారు. పంట మునిగిపోవడం, నదుల ఉధృతి, సముద్ర అలల ప్రభావం వల్ల వ్యవసాయ జీవనోపాధి, మౌలిక సదుపాయాలు, పౌర సేవా రంగాలకు భారీనష్టం సంభవించింది.

**పండ్ల తోటలు, ఉద్యాన పంటలపై ప్రభావం**

సుమారు 6,250 హెక్టార్లలో (33% కంటే అధికం) – అరటి, బొప్పాయి, కొబ్బరి, పసుపు, మిరప, కూరగాయలు, పూలు, ఉద్యానవన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ విపత్తు వల్ల తోటల మద్దతు నిర్మాణాలు ధ్వంసమై రైతులకు జీవనోపాధి సవాళ్లను సృష్టించింది. తోటలకు అనుబంధ మౌలిక సదుపా



యాలు – నర్సరీలు, షేడ్‌నెట్‌లు, వ్యవసాయ చెరువులు, నిల్వ గదులు, చిన్న నీటి వనరులు కూడా తీవ్రమైన నష్టాన్ని చవి చూశాయి. రాష్ట్ర ప్రభుత్వం సమయోచితంగా చర్యలు తీసుకుని, ప్రజల తరలింపు, సహాయ శిబిరాల నిర్వహణ, SDRF/NDRF బృందాల మోహరింపు, వివిధ శాఖల ద్వారా నష్టాల అంచనా వంటి చర్యలను వేగంగా అమలు చేసింది. ఈ చర్యలు మానవ నష్టాలను తగ్గించడంతోపాటు బాధితులకు నిరంతర సహాయాన్ని అందించడంలో ఇబ్బందులు లేకుండా చేశాయని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# స్క్రబ్ టైఫస్ వ్యాధిపై అవగాహన కల్పించండి

## - వ్యాధి తీవ్రత పెరగక ముందే చికిత్స అందించండి - స్క్రబ్ టైఫస్ కేసులు నమోదుపై సీఎం చంద్రబాబు సమీక్ష - స్క్రబ్ టైఫస్ అంటువ్యాధి కాదని తెలిపిన అధికారులు



**అమరావతి, (రాజధాని వార్తలు):** స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ వ్యాధికి సంబంధించిన కేసుల నమోదుపై వైద్యారోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి సౌరభ్ గౌర్‌తో మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్షించారు. ఇటీవల విజయనగరం జిల్లాలో స్క్రబ్ టైఫస్ బారిన పడి చందక రాజేశ్వరి అనే మహిళ మృతి చెందిన తరహా ఘటనలు మరెక్కడా జరగకుండా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. చిగ్గర మైట్ తరహా కీటకాలు కుట్టడం వల్ల వచ్చే వ్యాధితో పాటు, ప్రమాదాన్ని ఏ విధంగా కట్టడి చేయాలనే దానిపై ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ క్రమంలో చందక రాజేశ్వరి మృతికి సంబంధించిన అంశాలను ముఖ్యమంత్రికి సౌరభ్ గౌర్ వివరించారు. విజయనగరానికి చెందిన రాజేశ్వరీ అనే మహిళను చిగ్గర్ మైట్ అనే కీటకం కుట్టిందని, దీంతో ముందుగా టైఫాయిడ్ చికిత్స అందించారని... ఆ తర్వాత రాపిడ్ టెస్ట్ ద్వారా స్క్రబ్ టైఫస్ పాజిటివ్ అని తేల్చారని సౌరభ్ గౌర్ సీఎంకు వివరించారు. విజయనగరం క్వాసీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రాజేశ్వరి చనిపోయారని అధికారులు చెప్పారు. స్క్రబ్ టైఫస్ కేసులు, ఆ వ్యాధి లక్షణాలు, అలాగే వాటి వల్ల ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందోననే అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సీఎం సూచించారు.

**స్క్రబ్ టైఫస్ అంటువ్యాధి కాదు**

ఓరింటియా సుసుగాముషి అనే బాక్టీరియా ద్వారా ఈ వ్యాధి సంక్రమిస్తుందని, ఇది అంటువ్యాధి కాదని అధికారులు స్పష్టం చేశారు. చిగ్గర మైట్స్ అనే కీటకాలు కుట్టడం ద్వారా ఈ వ్యాధి వస్తుందని, అధిక జ్వరం, చలి, తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పులతోపాటు... మైట్ కుట్టిన తర్వాత పుండ్లు ఏర్పడడం వంటివి ఈ వ్యాధి లక్షణాలని ముఖ్యమంత్రికి తెలిపారు. సకాలంలో చికిత్స అందిస్తే, ఎటువంటి ఇబ్బంది ఉండదని అధికారులు చెప్పారు. ఈ మేరకు స్క్రబ్ టైఫస్ వంటి వ్యాధి పట్ల ప్రజలు, గ్రామీణ ప్రాంతాల్లోని వారికి అవగాహన కల్పించాలని సీఎం ఆదేశించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా అధికారులు చూడాలన్నారు. ఏవైనా కీటకాలు కుట్టిన వెంటనే పరీక్షలు చేయించేలా చూడాలని... వ్యాధి తీవ్రత పెరగకముందే అవసరమైన చికిత్స అందించేలా వైద్యారోగ్య శాఖ సిద్దంగా ఉండాలని సీఎం సూచించారు. ఈ ఏడాదిలో చిత్తూరు, కాకినాడ జిల్లాల్లో కేసులు నమోదు అయ్యాయని అధికారులు చెప్పారు. చిన్న చిన్న కీటకాలు కుడితే మృత్యువాత పడే స్థాయికి పరిస్థితి రాకూడదని... పూర్తిస్థాయిలో అవగాహన పెంచడమే దీనికి సరైన మార్గమని ముఖ్యమంత్రి చెప్పారు.

# విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో ప్రపంచ ఎయిడ్స్ డే అవగాహన కార్యక్రమం

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ప్రపంచ ఎయిడ్స్ డేను పురస్కరించుకొని నెల్లూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ పరిపాలన భవనంలో రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీతకి విద్యార్థులు రెడ్ రిబ్బన్ బ్యాడ్జ్‌ను ధరింపజేశారు.

**అపోహలు తొలగించాలి: రిజిస్ట్రార్ డాక్టర్ సునీత**

అనంతరం రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత మాట్లాడుతూ, ఎయిడ్స్‌పై సమాజంలో నెలకొన్న అపోహలను తొలగించేందుకు విద్యార్థులు చొరవ తీసుకోవాలని సూచించారు. యువతలో సరైన అవగాహన పెంపుతోనే ఎయిడ్స్ నివారణ సాధ్యమవుతుందని ఆమె స్పష్టం చేశారు.

ఆరోగ్యంపై చైతన్యం, బాధ్యతాయుత ప్రవర్తన, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా అనుసరించాల్సిన జాగ్రత్తల గురించి రిజిస్ట్రార్ ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు. ఈ అవగా హన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ విజయ, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ అల్లం ఉదయ శంకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డా.ఆర్.వి.వి.ఎస్.నాగభూషణ రావు, డా.పి.బి.సుచరిత, అధ్యాపకులు డా.సి.కిరణ్మయి, బి.వెంకట శేషయ్య, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, సిబ్బంది ఎన్.బేబి పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖపై సీఎం చంద్రబాబు

## - వినియోగదారే విద్యుత్ ఉత్పత్తి దారుడు - ప్రభుత్వ భవనాలపై విస్తృత స్థాయిలో సౌర విద్యుత్ ఉత్పత్తి -ఫెర్రో అల్లాయ్స్‌కు మరో ఏడాది ప్రోత్సాహకాలు పొడిగింపు - ఆర్టీసీకి త్వరలోనే వెయ్యి ఈవీ బస్సులు - రాష్ట్రంలో 5 వేల ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు - ఎనర్జీ రంగంలో ఒప్పందాలు 60 రోజుల్లో కార్యారూపం దాల్చాలి - పీపీఏల రద్దుతో ప్రజలపై రూ.9 వేల కోట్ల భారం మోపిన గత పాలకులు - విద్యుత్ వ్యవస్థల సమర్ధ నిర్వహణతో భారాన్ని జీరో చేశాం - విద్యుత్ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**(రాజధాని వార్తలు):** ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు మరో ఏడాది పాటు ప్రోత్సాహకాలను పొడిగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో కీలకమైన పరిశ్రమలుగా వీటిని గుర్తించి మరో ఏడాదిపాటు ప్రోత్సాహకాలను పొడిగిస్తున్నట్టు సీఎం ప్రకటించారు. తద్వారా ప్రభుత్వంపై రూ.1,053 కోట్ల భారం పడనుంది. మంగళవారం సచివాలయంలో విద్యుత్ శాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో విద్యుత్ సరఫరా పరిస్థితి, పీఎం కుసుమ్, ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద సోలార్ రూఫ్ టాప్ పథకం, విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ వ్యయం తగ్గింపు తదితర అంశాలపై ఉన్నతాధికారులతో చర్చించారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేకించి విద్యుత్ సరఫరా, పంపిణీ నష్టాలను 2029 నాటికి 9.20 శాతం నుంచి గణనీయంగా తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గించుకునేందుకు ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఒప్పందాలు కుదుర్చుకోవాలని సీఎం సూచించారు. పీఎం కుసుమ్ సహా ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పీఎం కుసుమ్ ప్రాజెక్టు కింద 4,792 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని సీఎం సూచించారు. ప్రభుత్వ భవనాలపై సౌర ఫలకలను ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మేరకు 483కు పైగా ప్రభుత్వ భవనాలపై సౌర ఫలకలను ఏర్పాటు చేసి 150 మెగావాట్ల మేర విద్యుత్ ఉత్పత్తి చేసేలా కార్యాచరణ చేపట్టనున్నారు. ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజలు కూడా విద్యుత్ పొదుపు చేసేలా ఉపకరణాలు వినియోగించేందుకు అవగాహనా కార్యక్రమాల్ని చేపట్టాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన సంస్థలు ఐస్(ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ) పాలసీ ద్వారా 60 రోజుల్లోనే తమ కార్యాచరణను ప్రారంభించేలా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచనలు జారీ చేశారు. ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించి అనుమతులు జారీ చేయాలని సీఎం స్పష్టం చేశారు. తద్వారా విద్యుత్ ఉత్పత్తిలో ఏపీ ఓ న్యూ ఎనర్జీ హబ్‌గా మారాలని వ్యాఖ్యానించారు. ఈ రంగంలో వినూత్న ఆవిష్కరణలు రావాల్సి ఉందని అన్నారు. అలాగే విద్యుత్ సంస్థలు రుణ సమీకరణలో వడ్డీ భారాన్ని తగ్గించుకోవాలని సూచించారు. విద్యుత్ కొనుగోళ్లలోనూ వ్యయం తగ్గించుకోవాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో యూనిట్‌కు 20 పైసల చొప్పున కొనుగోలు వ్యయం తగ్గించినట్టు సీఎస్ కె.విజయానంద్ ముఖ్యమంత్రికి వివరించారు. ఈపీఎంఎస్ విధానంతో నిరంతరం పర్యవేక్షణ ద్వారా రూ.400 నుంచి 500 కోట్ల మేర పొదుపు చేయగలిగామని తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఒప్పందాల ద్వారా కొనుగోలు వ్యయం తగ్గుతుందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిశ్రమలకు, వాణిజ్యం, గృహ అవసరాలు, వ్యవసాయ రంగానికి జరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని ఎప్పటికప్పుడు విశ్లేషించాలని.. డిమాండ్‌కు తగినట్టుగా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పీఎం కుసుమ్ కింద దేవాదాయ, జలవనరుల శాఖలకు చెందిన భూముల్లో విద్యుత్ ఉత్పత్తి చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. వినియోగదారులే విద్యుత్ ఉత్పత్తి చేయటం ద్వారా తాము వినియోగించుకున్న అనంతరం మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించడం ద్వారా ఆదాయం ఆర్జించేలా చూడాలని ముఖ్యమంత్రి సూచించారు. పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం కింద ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగానే సోలార్ రూఫ్ టాప్ పథకం కింద సౌర ప్యానెల్లు ఏర్పాటు చేస్తున్నామని సీఎం తెలిపారు. బీసీ వినియోగదారుకు 3 కిలోవాట్ల వరకూ రూ.20 వేల సబ్సిడీ అమలు చేసేందుకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. చేనేతలకు ప్రభుత్వం ప్రకటించిన 200 యూనిట్లు, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను కూడా అమలు చేయాలని ఆదేశించారు.

ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా మూలధన రాయితీ, జీఎస్టీ మినహాయింపు సహా 9 అంశాలకు ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారు. రాష్ట్రంలోని రిజర్వాయర్ల వద్ద పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుల ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను జెన్‌కో ఇరిగేషన్ అధికారులతో కలిసి అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. సాగునీటి ప్రాజెక్టుల వద్ద పీఎస్పీ ప్రాజెక్టులు ఏర్పాటు చేసుకుంటే పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి సాధ్యం అవుతుందని అన్నారు. ఐదేళ్లలో ఆర్టీసీ బస్సులను ఈవీలుగా మార్చాలని సీఎం సూచించారు. త్వరలోనే వెయ్యి ఈవీ బస్సుల్ని కొనుగోలు చేయాలన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా 5 వేల ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ పంపిణీ సంస్థలు నాన్ టారిఫ్ ఆదాయం పై దృష్టి పెట్టాలని సీఎం సూచనలు చేశారు. థర్మల్ పవర్ స్టేషన్లలోని బూడిదను వివిధ అవసరాలకు సద్వినియోగం చేసుకునే అంశాన్ని పరిశీలించాలని, కాలుష్యానికి అడ్డుకట్ట వేసేందుకు ఐఐటీ బృందంతో అధ్యయనం చేయించాలన్నారు. గత పాలకులు విద్యుత్ వ్యవస్థను అస్తవ్యస్తంగా మార్చేశారని ముఖ్యమంత్రి సమీక్షలో ప్రస్తావించారు. పీపీఏల రద్దు నిర్ణయంతో రూ.9 వేల కోట్ల మేర భారం ప్రజలపై పడిందని పేర్కొన్నారు. విద్యుత్‌ను వినియోగించుకోకుండానే ఆయా విద్యుత్ కంపెనీలకు రూ.9 వేల కోట్ల ప్రజాధనాన్ని చెల్లించాల్సి వచ్చిందని అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఈ వ్యవస్థలను గాడిలో పెట్టామని తెలిపారు. విద్యుత్ వ్యవస్థల సమర్ధ నిర్వహణ ద్వారా విద్యుత్ ఛార్జీలను పెంచకుండానే ఆ భారాన్ని జీరో చేయగలిగామని సీఎం వివరించారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయటంతో పాటు దానికి రేటింగ్ ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యుత్ ఉత్పత్తిలో లోటు లేకుండా దీర్ఘకాలిక ప్రణాళికలు చేయాలని సూచించారు. విద్యుత్ రంగంలో నూతన ఆవిష్కరణల కోసం ప్రతీ ఏటా హ్యాకథాన్ నిర్వహించాలన్నారు. ఈ సమీక్షకు మంత్రి గొట్టిపాటి రవికుమార్, సీఎస్ కె.విజయానంద్, ట్రాన్స్‌కో, జెన్కో, డిస్కమ్ సీఎండీలు హాజరయ్యారు.

# "రవి అన్నను కోల్పోవడం దురదృష్టకరం" : కాకాణి పూజిత





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** సర్వేపల్లి నియోజకవర్గం, మనుబోలు మండలం, మడమనూరు గ్రామంలో ఇటీవల మృతి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుపులేటి రవీంద్రబాబు చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి, ధైర్యం చెప్పిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి జగనన్న నాయకత్వాన్ని బలపరుస్తూ, నాన్న అడుగు జాడల్లో నడిచిన రవి అన్న హఠాన్మరణం జీర్ణించుకోలేకపోతున్నాం. సర్వేపల్లి నియోజకవర్గంలో ఏ కార్యక్రమం జరిగినా రవి అన్న హాజరై, నాన్న పట్ల, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్ల ఎనలేని అభిమానం చూపించేవాడు. రవి అన్న ముఖంలో చికాకు అనేది కనిపించకుండా, ఎప్పుడూ నవ్వుతూ, అందరితో కలిసి మెలిసి ఉండేవాడు. రవి అన్న మరణంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు కలగడంతో పాటు, మా కుటుంబసభ్యుని కోల్పోయామనే బాధ మమ్ములను



తీవ్రమైన వేదనకు గురి చేస్తుంది. రవి అన్న కుటుంబానికి, మా కుటుంబం ఎల్లవేళలా, అన్ని విధాలా అండగా నిలుస్తుంది. రవి అన్న ఆత్మకు శాంతి కలగాలని, రవి అన్న మా మధ్య లేని లోటును తట్టుకొని ముందుకు నడిపే ధైర్యాన్ని మాకు ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నా.

# సంపాదకీయం

## చరిత్రను విస్మరించిన వందేమాతరం వివాదం!

భారత స్వాతంత్ర్యోద్యమ చారిత్రక చిహ్నమైన బంకించంద్ర ఛటర్జీ 'వందేమాతరం' గీతం విరచితమై 150 సంవత్సరాలైన సందర్భంగా కొనసాగుతున్న వివాదం నిరర్థకమైనది. చరిత్రను విస్మరించి వ్యాఖ్యలు చేయడం సరికాదు. 1937లో జరిగిన ఎన్నికలలో భారత జాతీయ కాంగ్రెస్ విజయం సాధించి వివిధ రాష్ట్రాలలో ప్రభుత్వాల నేర్పాటు చేసింది. అయితే బెంగాల్‌లో ముస్లిం లీగ్ నాయకుడు ఎ.కె.ఫజ్లుల్ హక్ నేతృత్వంలో సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ప్రభుత్వంలో చేర్చుకునేందుకు ఫజ్లుల్ హక్ సుముఖత చూపినా అందుకు కాంగ్రెస్ అంగీకరించలేదు. కాంగ్రేసేతర ప్రభుత్వం నెలకొనడంతో బెంగాల్‌లో హిందూ ముస్లిం వర్గాల మధ్య రాజకీయంగానూ, సామాజికంగానూ విభేదాలు తీవ్రమయ్యాయి. జాతిని దైవిక మాతృమూర్తిగా వ్యక్తీకరించిన వందేమాతరం గీతంలోని హిందూ ప్రతీకవాదం, దుర్గామాత ప్రస్తుతికి వ్యతిరేకంగా ముస్లిం నాయకులు ఆందోళన చేస్తున్న రోజులవి. వందేమాతరంను జాతీయగీతంగా స్వీకరించకూడదనేది ముస్లింల డిమాండ్. దేశవ్యాప్తంగా మత సామరస్యాన్ని దెబ్బతీసే అవకాశమున్నందున ఈ వివాదంలో జోక్యం చేసుకోవడం జాతీయ కాంగ్రెస్ కేంద్ర నాయకత్వానికి అనివార్యమయింది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) రవీంద్రనాథ్ ఠాగూర్‌ను సంప్రదించింది. వందేమాతరం గీతంలోని మొదటి రెండు చరణాలను జాతీయగీతంగా ఆలపించవచ్చని ఆయన అన్నారు. అయితే కాంగ్రెస్ విశ్వసించే అహింసా సిద్ధాంతం, లౌకికవాద విలువలకు వందేమాతరం గీతం పూర్తిగా విరుద్ధమైనందున National Anthemగా స్వీకరించేందుకు అది యోగ్యమైనది కాదని కృష్ణ కృపలానీ (రచయిత, స్వాతంత్ర్య సమరయోధుడు, ఠాగూర్ స్వంత మనుమడు) అక్టోబర్ 1937 'విశ్వ భారతి న్యూస్'లో రాసిన ఒక వ్యాసంలో వాదించారు. 1896లోనే వందేమాతరం గీతానికి స్వరరచన చేసిన రవీంద్రుడు తన 70వ జన్మదిన వేడుకల సందర్భంగా ఆ గీతంపై ఆలోచనాత్మక అభ్యంతరాలు వ్యక్తం చేశారు. 'వందేమాతరం' బదులుగా 'Vande Vratanam' (వందే వ్రతనం) ను పాటించాలని అంటే మాతృభూమికి, మానవాళికి సేవ చేసే 'ప్రతిజ్ఞ'కు నిబద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. వందేమాతరంలో దుర్గామాతను స్తుతించే శ్లోకాలు ఉన్నందున ముస్లింలు ఆ గీతాన్ని జాతీయగీతంగా అంగీకరించేందుకు ఒప్పుకోలేదు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరుగుతున్న స్వాతంత్ర్య పోరాటంలో ఆ గీతం ఒక విడదీయరాని భాగంగా ఉన్నందున వందేమాతరం National Anthem అయ్యేందుకు అర్హమైనది అని సదాచార హిందువులు, ముఖ్యంగా స్వదేశీ ఉద్యమంలో పాల్గొన్న వారు విశ్వసించారు. బంకించంద్ర గేయంపై తన అభిప్రాయం చెప్పాలని రవీంద్రనాథ్ ఠాగూర్‌ను సుభాష్ చంద్రబోస్ వ్యక్తిగతంగా కోరారు. 'సాహిత్య రచన అయిన 'ఆనందమఠ్' నవలలో వందే మాతరం ఉండడం సముచితమేనని, అయితే దానిని జాతీయ గీతంగా స్వీకరించడం సరికాదని రవీంద్రుడు స్పష్టం చేశారు. "వందేమాతరంలోని ప్రధానభాగం దుర్గామాతను ప్రస్తుతించే స్తోత్రాలు. ఈ విషయమై ఎటువంటి చర్చ అవసరం లేదు. బంకించంద్ర ఛటర్జీ ఆ గీతంలో మాతృభూమిని ఒక హిందూ దేవతగా ఆరాధించాడు. ఎంత దేశభక్తుడయిన ముస్లిం కూడా మాతృభూమిని ఒక హిందూదేవతగా ఆరాధిస్తాడని భావించలేము. ఈ ఏడాది దుర్గాపూజ సందర్భంగా పలు పత్రికల ప్రత్యేక సంచికలు వందేమాతరం చరణాలను ఉటంకించాయి. ఆ గీతాన్ని దుర్గామాత స్తుతి స్తోత్రంగా సదరు పత్రికల సంపాదకులు భావిస్తున్నారనేందుకు అదే నిదర్శనం. 'ఆనందమఠ్' సాహిత్య రచన గనుక అందులో వందేమాతరం గీతం ఉండడం సముచితమే అయినప్పటికీ సకల మతాల ప్రజలకు ప్రాతినిధ్యం వహించే పార్లమెంటు లాంటి ప్రదేశంలో దాన్ని ఆలాపించడం సరికాదు. అందుకు సర్వజనామోదం ఉండదు' అని సుభాష్ బోస్‌కు రాసిన లేఖలో ఠాగూర్ పేర్కొన్నారు. సుభాష్ బోస్ ఈ వివాదంపై బహిరంగంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. వందే మాతరంపై ఆయన మౌనం ఆ గీతం మద్దతుదారులను నిరాశపరిచింది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ 1937లో కలకత్తాలో సమావేశమయింది. మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, ఆచార్య జేబీ కృపలానీ మొదలైన వారందరూ ఆ సమావేశంలో పాల్గొన్నారు. వందేమాతరంలోని మొదటి రెండు చరణాలను మాత్రమే కాంగ్రెస్ సమావేశాలలో ఆలాపించాలని ఆ సమావేశంలో నిర్ణయించారు. ఆ గీతంపై ముస్లిం దృక్కోణాన్ని కాంగ్రెస్ అంగీకరించిదని ఆ నిర్ణయం స్పష్టం చేసింది. కాంగ్రెస్ నిర్ణయం బెంగాల్ హిందువులకు ఆశాభంగం కలిగించిందని శరత్ బోస్ (సుభాష్ అన్నయ్య) అన్నారు. మహారాష్ట్రలో సైతం కాంగ్రెస్ నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు జరిగాయి. National Anthemను ఎంపిక చేసేందుకు మౌలానా ఆజాద్, నెహ్రూ, సుభాష్, ఆచార్య నరేంద్రదేవ్‌లతో కాంగ్రెస్ ఒక కమిటీని ఏర్పాటు చేసింది. రవీంద్రనాథ్ ఠాగూర్ ఆ కమిటీకి సలహాదారుడు. సుభాష్ బోస్‌కు రవీంద్రుడు రాసిన ఒక వ్యక్తిగత లేఖలో వ్యక్తం చేసిన భావాలను ఉటంకిస్తూ జాతీయగీతంపై ఆయన ఇచ్చిన సలహాపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఒక ప్రకటనను విడుదల చేసింది. సీడబ్ల్యూసీ నిర్ణయాన్ని జాతీయవాద పత్రికలు విమర్శించాయి. అయితే సుభాస్ తన నిర్ణయాన్ని మార్చుకోలేదు. కాంగ్రెస్ నుంచి వెలివేత తరువాత కూడా సుభాష్ బోస్ తన తొలి వైఖరికే నిబద్ధమయ్యారు. కాంగ్రెస్ జాతీయ సంస్థ అని, అన్ని మతాల వారి మనోభావాలను అది గౌరవించవలసి ఉన్నదని ఆయన స్పష్టం చేశారు. 1938లో బంకించంద్ర ఛటర్జీ శత జయంత్యుత్సవాల సందర్భంగా వందే మాతరం వివాదాన్ని పునరుద్ధరించేందుకు ప్రయత్నాలు జరిగాయి.


# హై మాక్స్ లైట్లు, పైలెట్ వాటర్ స్కీమ్ ఏర్పాటు చేయండి

## - 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** భీమిలి జోన్ 3వ డివిజన్లో పలు ప్రాంతాల్లో పైలెట్ వాటర్ స్కీమ్ మరియు హై మాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని భీమిలి జోన్ 3వ డివిజన్ కార్పొరేటర్ గంటా అప్పలకొండ విజ్ఞప్తి చేసారు. ప్రజా సమస్యలు పరిష్కార వేదికలో భాగంగా సోమవారం భీమిలి జోనల్ కమీషనర్ ఒమ్మి అయ్యప్ప నాయుడుకి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజుతో కలసి కార్పొరేటర్ గంటా అప్పలకొండ పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. ముఖ్యంగా భీమిలి జోన్ 3వ వార్డు పర్యాటక రంగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు సారథ్యంలో అభివృద్ధి సాగుతుందని అన్నారు. అందులో భాగంగా 3వ వార్డులో కొన్ని ప్రాంతాల్లో ప్రజలకు అవసరాన్ని బట్టి పైలెట్ వాటర్ స్కీమ్ మరియు హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. గనగళ్ల వీధి, నేరళ్లవలస వికలాంగుల కోలనీ, నేరళ్ల "వలస సాక్ష్యం టివి రిపోర్టర్ ఇంటివద్ద, బోయవీధి కొత్తపేట (శ్రీ నూకాలమ్మ ఆలయం ఎదురుగా), కృష్ణా కోలనీ బొడ్డోడు గెడ్డ, అప్పికొండ వీధి, తోటవీధి సంపత్ వినాయక ఆలయం వద్ద, తోటవీధి బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వెనుక ట్యాంక్ నిర్మాణంతో పాటు పైలెట్ వాటర్ స్కీమ్ ఏర్పాటు చేయాలని కోరారు. చిన్న బజార్ ఎన్టీఆర్ జంక్షన్, తెలుగుదేశం పార్టీ కార్యా లయం వద్ద, కృష్ణా కోలనీ బస్టాండ్, పాత బస్టాండ్ (అనిల్ ప్రసాద్ షాపింగ్ కాంప్లెక్స్), కృష్ణా కోలనీ బొడ్డోడు గెడ్డ, గొల్లవీధి జంక్షన్ (క్రిష్ణ మందిర్ వద్ద), నేరళ్లవలస కోలనీ జంక్షన్, నేరళ్లవలస సౌరీస్ ఆశ్రమం వద్ద, జూనియర్ కళాశాల జంక్షన్, అప్పికొండ వీధి జంక్షన్, బ్రాహ్మణవీధి జంక్షన్, డైట్ జంక్షన్, తోటవీధి శ్రీ సంపత్ వినాయక ఆలయం వద్ద, బోయవీధి శ్రీ రామమందిరం వద్ద, గాడువీధి స్మశానవాటిక, జలగెడ్డ స్మశాన వాటిక, గనగళ్ల వీధి సర్కిల్, ఎర్నిమాంబ ఆలయం వద్ద, మున్సిపల్ హై స్కూల్ జంక్షన్, రెల్లివీధిలలో హై మాక్స్ లైట్లు వేయవలసినదిగా కోరారు. అదేవిదంగా పలు ఏరియాల్లో సిసిరోడ్లు, కాలువలు అవసరం ఉందని జోనల్ సిబ్బందితో పర్యవేక్షణ చేయించి త్వరతగతిన వేయాలని గంటా నూకరాజు, కార్పొరేటర్ గంటా అప్పలకొండ విజ్ఞప్తి చేసారు.

# నెల్లూరు జిల్లాలో మరో లేడీ డాన్ అరవ కామాక్షి



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** పెంచలయ్య హత్య కేసుతో పాటు భారీగా గంజాయి వ్యాపారం, రౌడీ ముఠాలు నిర్వహణతో నేర సామ్రాజ్యం. ఏదైనా ఘటన జరిగినప్పుడు అది కూడా రాజకీయంగా ముడి పడినప్పుడు, మీడియాలో ఎక్కువగా ఫోకస్ అయినప్పుడు మాత్రమే డాన్‌ల వ్యవహారంపై పోలీసులు సీరియస్ అవుతున్నారు తప్ప ప్రివెన్షన్ ఎక్కడ? జిల్లాలో శాంతి భద్రత అనేది ఇంకా పూర్తిగా లేదా? పోలీసుల మీదకి కత్తితో దాడి చేయబోయిన క్రిమినల్స్..తుపాకి వుంది కాబట్టి సరిపోయింది లేకపోతే.. సామాన్యులు పరిస్తితి ఏంటి? పెంచలయ్య హత్య కేసును, పోలీసులపై దాడిని సీరియస్‌గా తీసుకున్న పోలీసులు. గంజాయి ముఠాలలో అరవ కామాక్షితో పాటు నెల్లూరు నగరంలో ఇంకా ఎంత మంది ఉన్నా ఉక్కుపాదం మోపాల్సిందే అంటున్న ప్రజలు. గంజాయి పూర్తిగా అరికట్టకపోవడానికి వచ్చే ఆర్థిక రాబడి ప్రధాన కారణం అని ఆరోపణలు. నెల్లూరు జిల్లాలో 'లేడీ' డాన్‌ల వ్యవహారం ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది..ఇప్పటికే లేడీ డాన్‌గా మొదట నిడిగుంట అరుణ వ్యవహారం ఇటీవలే వెలుగులోకి ఇప్పుడు మరో మహిళా డాన్ అరవ కామాక్షమ్మ నేర సామ్రాజ్యం వెలుగులోకి వచ్చింది.. పదుల సంఖ్యలో ప్రత్యేక ముఠాలు ఏర్పాటు చేసుకుని గంజాయి విక్రయాలు సాగిస ప్రశ్నించిన వారిపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతోంది. నగర శివారులో శుక్రవారం సీపీఎం నాయకుడు పెంచలయ్య హత్యకు కామాక్షమ్మ ముఠాయే కారణమని ఇప్పటికే పోలీసులు గుర్తించారు. ఆమెతో పాటు, ఆమె ముఠాపై ఇప్పటికే హత్యాయత్నం, గంజాయి విక్రయాలు, రైల్వే ఆస్తుల చోరీ కేసులు, సస్పెక్ట్ షీట్లు ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. నెల్లూరులోని బోడిగాడితోటలో కామాక్షమ్మ (35) నివాసం. భర్త డ్రైవరుగా పని చేస్తున్నాడు.. ఆమె గంజాయి క్రయవిక్రయాలతో డాన్‌గా ఎదిగింది. యువతకు విద్యార్థులకు గంజాయి విక్రయించడాన్ని వృత్తిగా మార్చుకుంది. నవాబుపేట పోలీసు స్టేషన్లో ఆమెపై సస్పెక్ట్ షీట్, ఇతర కేసులు ఉన్నాయి. కామాక్షమ్మ సోదరుడు జేమ్స్‌పై నవాబుపేట తదితర పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయి. వారికి హౌసింగ్ బోర్డు కాలనీలోని ఆర్డీటీ కాలనీలో ఇల్లు ఇవ్వడంతో అక్కడకు మకాం మార్చారు. పాత ఇనుము, చిత్తు కాగితాలను సేకరించే దుకాణం నిర్వహిస్తున్న ఆమె చిత్తు కాగితాలు ఏరుకునే యువకులు, ఆకతాయిలను చేరదీసి వారితో గంజాయి విక్రయాలు సాగిస్తున్నట్లు సమాచారం. సీపీఎం నాయకుడు పెంచలయ్య గంజాయి, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా అవగాహన కల్పిస్తుంటారు. ఈ విషయంలో కామాక్షమ్మ ముఠాను వారించడంతో పాటు స్థానిక దేవాలయంలో పెంచలయ్య పెత్తనం పెరగడాన్ని ఆమె తట్టుకోలేకపోయింది. అందుకే హత్య చేయించిందని పోలీసులు గుర్తించారు. కామాక్షమ్మ, ఆమె భర్త జోసెఫ్‌తో పాటు సోదరులు జేమ్స్, కార్తిక్, చెల్లెలు భర్త ఈ హత్య కేసులో ఉన్నట్లు సమాచారం. కామాక్షమ్మపై పోలీసులకు ఫిర్యాదు చేయడమే పెంచలయ్య హత్యకు కారణమని స్థానికులు చెబుతున్నారు.

# "లెనాకెపవీర్"తో ఎయిడ్స్‌కు స్వస్తి : డా.కూటికుప్పల సూర్యారావు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** కొత్తగా ఆవిష్కరణమైన మందులతో సంవత్సరానికి రెండే రెండు ఇంజక్షన్లు ల్యాంగ్ యాక్టింగ్ "లెనా కెపవీర్"తో ఎయిడ్స్‌కు స్వస్తి చెప్పొచ్చని ప్రముఖ వైద్యనిపుణులు డా.కూటికుప్పల సూర్యారావు తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా సోమవారం కంచరపాలెం, కూటికుప్పల సూర్యారావు హాస్పిటల్ వద్ద ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధి సోకిన వారు అందరిలాగే ఆరోగ్యంతో 70 నుంచి 80 ఏళ్ళు జీవించవచ్చు, పెళ్ళి చేసుకోవచ్చు. భర్త నుండి భార్యకు, భార్య నుండి భర్తకు నిరోధ్ లేకుండా కాపురం చేసిన వ్యాధి వ్యాప్తి చెందకుండా నిరోధించవచ్చన్నారు. ఈ ఏడాది డిసెంబర్ 1, ప్రపంచ ఎయిడ్ దినం నినాదం "ఓవర్ కమింగ్ డిస్రప్షన్, ట్రాన్స ఫర్మింగ్ ద ఎయిడ్స్ రెస్పాన్స్" అనగా "నిర్లక్ష్యం, స్టిగ్మాలాంటి అడ్డంకులను అధిగమిస్తు ఎయిడ్స్ లేని ప్రపంచాన్ని సృష్టించడం కోసం సంసిద్ధం కావడం" అని తెలియజేశారు. ఈ నేపథ్యంలో రోజు ఎ.ఆర్.టి మాత్రలు వేసుకోవడానికి గుడెబై చెప్పి ఏడాదికి రెండు ఇంజక్షన్లతో ఎయిడ్స్కు స్వస్తి పలకడం, తెలిసిన వెంటనే 72 గంటల్లో "ప్రెప్" మాత్రలు తీసుకుంటే పూర్తిగా హెచ్ఐవి నెగిటివ్ కావచ్చు లాంటి ఎన్నో అద్భుతాలు ఎయిడ్స్ చికిత్సలో ఆవిష్కృతమయ్యాయని వివరించారు. ఇటీవల యువతీ యువకుల్లో రిస్క్ బిహేవియర్, సహజీవనాలు, క్యాజువల్ సెక్స్, క్షణాల్లో నిర్ణయాలు మార్చుకోవడం, మత్తు మాదక ద్రవ్యాలకు అలవాటు తదితర కారణాలవల్ల హెచ్ఐవి వ్యాప్తి, లైంగిక వ్యాధుల విజృంభణ హెచ్చుగా వున్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయని తెలిపారు. గత దశాబ్ద కాలంలో హెచ్ఐవి వ్యాప్తి తగ్గినప్పటికీ దేశంలో అధికారికంగా 25 లక్షల మంది హెచ్చవితో జీవిస్తు వుండగా 2023-24 సంవత్సరంలో 16 లక్షల 90 వేల మంది మాత్రమే ఎఆర్ తీసుకుంటున్నట్లు, 0.2 శాతం జనంలో హెచ్ఐవి ప్రస్తుతం వున్నట్లు, గత ఏడాది సుమారు 66,400 కొత్తకేసులు నమోదైనట్లు జాతీయ ఎయిడ్స్ నివారణ సంస్థ ప్రకటించిందన్నారు. అంటే రమారమి రోజుకు 8 కొత్త ఎయిడ్స్ కేసులు దేశంలో నమోదు అవుతున్నాయని తెలుస్తుందన్నారు. రోగుల యొక్క జన్యు నిర్మాణ వ్యవస్థపై ఆధారపడి అత్యంత ఆధునిక జీన్ థెరపీ అందుబాటులోకి వచ్చిందని, ఒకవేళ అన్నవాహికలో కాండిడియాసిస్ లాంటి ఫంగల్ ఇన్ఫెక్షన్ వల్ల మాత్రలు మింగడానికి ఇబ్బంది కలిగితే నోట్లో కరిగిపోయే కొత్త ఎ.ఆర్.టి టాబ్లెట్ కూడా అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ముఖ్యంగా పిల్లల విషయాల్లో ఇది చాలా ముందడుగనే చెప్పాలని, ఒక్కోవ్యక్తి శరీరం హెచ్ఐవి చికిత్సకు వేర్వేరు విధంగా స్పందిస్తుందన్నారు. 2025లో పర్సనలైజెడ్ కేర్ అనగా వ్యక్తికరించిన చికిత్స, వ్యక్తుల జీవన శైలి, ఇతర అంశాలపై ఆధారపడి అందుబాటులోకి రానున్నది. ఫార్మకో జెనోమిక్స్ విధానంలో ఏ వ్యక్తికి ఏ మందులు దుష్ప్రభావాలు లేకుండా సమర్థవంతంగా పనిచేస్తాయో నిర్దేశించడం జరుగుతుంది. కృత్రిమ మేధా, క్వాంటమ్ టెక్నాలజీ మరియు మిషన్ లెర్నింగ్ విధానాలను ఉపయోగించి రోగి చరిత్ర డేటా ఆధారంగా అత్యుత్తమ చికిత్స అందివ్వడం జరుగుతుందని, తద్వారా నేడిక హెచ్ఐవి రోగులు ఆనందమయ జీవనం సాగించవచ్చని డా. కూటికుప్పల సూర్యారావు తెలియజేసారు. ఈ సమావేశంలో డా.డి. సుభోదేవి, డా.అచ్యుతరావు, డా. శ్రవణ, డా.అశ్విని, డా.మధుకర్ పాల్గొన్నారు.

# జిల్లా ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షునిగా రామారావు



**అమలాపురం, (రాజధాని వార్తలు):** ఏపీ ఎస్ఈబీ ఎస్సీ,ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుగా సాకా రామారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం బుద్ధ విహార్‌లో సోమవారం జరిగిన అసోసియేషన్ రీజనల్ స్థాయి సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా సాకా రామారావు (ఫోర్మెన్.. రావులపాలెం), వర్కింగ్ ప్రెసిడెంట్‌గా విశ్వేశ్వరరావు (లైన్ మేన్.. మండపేట), జిల్లా కార్యదర్శిగా నల్లి ప్రసాద్ కుమార్ (లైన్ ఇన్స్పెక్టర్.. సఖినేటిపల్లి), ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి మదన్మోహన్ (లైన్మెన్. పి.గన్నవరం), జిల్లా ట్రెజరర్‌గా బిహెచ్ శ్రీఆంజనేయులు (అంజిబాబు లైన్మెన్..అమలాపురం), వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ లక్ష్మీనారాయణ (లైన్మెన్.. నగరం)లను నూతన కార్యవర్గంగా నియమించారు. కార్యక్రమంలో కంపెనీ సెక్రటరీ సిహెచ్ సాయిబాబు, జి జె సుధాకర్, కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాకినాడ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శిలు, అడ్వైజర్ కాశీ మోహనరావు,అంబటి రాజారత్నం, అమలాపురం డివిజన్ అధ్యక్షులు ఐ వి సుబ్రహ్మణ్యం, డివిజన్ సెక్రెటరీ నల్లి ప్రసాద్ కుమార్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉత్తరంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమం




**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజక వర్గంలో పార్టీ ఉత్తర నియోజకవర్గ ఇంచార్జి హాసిని వర్మరాజు ఆధ్వర్యంలో ఎన్‌జిజిఓ కాలని వద్ద ఒక ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసిసి పరిశీలకులు సునీల్ కొండా జి ఆహిరే ఏపి సీసీ వైస్ ప్రెసిడెంట్ మరియు పి సి సి పరిశీలకులు మార్టిన్ లూథర్, అమర్ జహబెగ్, వేగి వెంకటేష్, స్టేట్ యూత్ ప్రెసిడెంట్ లక్కరాజు రామారావు విచ్చేశారు. ఈ సందర్భంగా ఏఐసిసి పరిశీలకులు సునీల్ కొండా జి ఆహిరే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర ప్రదేశ్‌లో బలోపేతం దిశగా అడుగులు వేస్తుంది అని దాని కోసం పార్టీ ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అందుకే తాము ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు. గ్రామ స్థాయి నుండి పార్టీకి సేవ చేసిన సీనియర్ నాయకులు కార్యకర్తలను ఆయన ప్రశంసించారు..కాంగ్రెస్ పార్టీ ఎక్కడ బలహీన పడలేదని త్వరలో త్వరితగతిన పునరుత్తేజం పొందుకుంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి విశాఖలో బలమైన పార్టీ ఎదగాలి అని స్టీల్ ప్లాంట్‌ను అదానీ పాలు కాకుండా మనం కాపాడుకోవాలని యువతరం కాంగ్రెస్‌ను ముందుండి నడిపించే బాధ్యత తీసుకోవాలని తెలిపారు. జిల్లా స్థాయిలో పార్టీ నీ నడిపించే సరియైన నాయకులు అవసరం ఉందని ప్రతి ఒక కార్యకర్త కాంగ్రెస్ బలోపేతం దిశగా కష్టపడి పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, సమన్వయకర్తలు హాసిని వర్మ, కే వి సూర్యనారాయణ, ప్రియాంక దండి డి సి సి ప్రధాన కార్యదర్శి ఆనంద్ కుమార్, కార్యదర్శి గౌతం, పద్మిని చంద్రశేఖర్ ఇంకా ఇతరులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# శంకర్ రేసులో ఉన్నది ఎవరు..?




ఒకప్పుడు పాన్ ఇండియా డైరెక్టర్‌గా పాపులారిటీ తెచ్చుకున్న శంకర్ ఈమధ్య అసలేమాత్రం ఫాంలో లేరని తెలిసిందే. ఆయన ఫస్ట్ టైం తెలుగు స్ట్రైట్ సినిమాగా చరణ్ తో గేమ్ ఛేంజర్ చేశారు. ఆ సినిమాపై ఉన్న అంచనాలకు అది డిజాస్టర్ అయ్యింది. ఐతే గేమ్ ఛేంజర్ రిజల్ట్ చూసిన శంకర్ కాస్త గ్యాప్ తీసుకుని నెక్స్ట్ సినిమాతో భారీ ప్లానింగ్ తో వస్తున్నారు. శంకర్ నెక్స్ట్ సినిమా తన డ్రీమ్ ప్రాజెక్ట్ గా కొన్నాళ్ల నుంచి డిస్కషన్‌లో ఉన్న వేల్పారి చేయబోతున్నారట. దీనికి సంబందించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతుందని తెలుస్తుంది. ఐతే ఒకప్పుడు శంకర్‌తో సినిమా అంటే నిర్మాతలు క్యూ కట్టేవారు.. హీరోలైతే ఇక చెప్పాల్సిన అవసరమే లేదు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. అఫ్కోర్స్ నిర్మాతలు ఆయన స్టామినా గురించి తెలిసి తీస్తామని వస్తున్నా కూడా హీరోలు డేర్ చేసే పరిస్థితి కనిపించట్లేదు. రజనీకాంత్, కమల్ హాసన్ ఆల్రెడీ శంకర్‌తో చేశారు కాబట్టి అయినా ఇప్పుడు వారి వారి సినిమాల కమిట్మెంట్‌తో ఉన్నారు కాబట్టి వారు శంకర్ తో తీసే ఛాన్స్ లేదు. నెక్స్ట్ విజయ్ ఎలాగు సినిమాలకు గుడ్ బై చెప్పేశాడు. అజిత్, విక్రంలాంటి వారితో శంకర్ చేస్తాడా అన్న చర్చ నడుస్తుంది. ఐతే శంకర్ దృష్టిలో శివ కార్తికేయన్ పడినట్టు తెలుస్తుంది. వీజే నుంచి కోలీవుడ్ స్టార్ గా శివ కార్తికేయన్ ఒక్కో మెట్టు ఎక్కుతూ వచ్చాడు. శివ కార్తికేయన్‌తో అయితే ప్రాజెక్ట్ అదిరిపోతుందని భావిస్తున్నారట.

ఐతే శంకర్ లాంటి డైరెక్టర్‌తో సినిమా అంటే శివ కార్తికేయన్ నో చెప్పే ఛాన్స్ లేదు. ఐతే అతనితో పాటు శంకర్ సూర్య, ధనుష్ పేర్లను కూడా పరిశీలిస్తున్నట్టు తెలుస్తుంది. సో శంకర్ నెక్స్ట్ సినిమా ఎవరు చేసినా సరే ఆ స్టార్ ఫ్యాన్ బేస్, క్రేజ్ తో పాటు ఒకప్పటి శంకర్ డైరెక్షన్ టాలెంట్ కూడా చూస్తారని అంటున్నారు. త్వరలోనే ఈ సినిమా అఫీషియల్ స్టేట్మెంట్ రాబోతుందట. ఆ టైంలోనే శంకర్‌తో చేసే హీరో మిగతా కాస్టింగ్ ఫైనల్ అవుతుందని తెలుస్తుంది. మరి శంకర్ ఈసారి ఎవరితో సినిమాకు రెడీ అవుతున్నారు అన్నది త్వరలో తెలుస్తుంది. తమిళ్‌తో పాటు తెలుగు మిగతా సౌత్ ఆడియన్స్‌కి పరిచయం ఉన్న స్టార్స్ అయితే బిజినెస్ తో పాటు సినిమా కూడా ఎక్కువ రీచ్ ఉంటుందని శంకర్ ఇలా ప్లాన్ చేస్తున్నారని తెలుస్తుంది. శంకర్ నెక్స్ట్ ప్రాజెక్ట్ పై జరుగుతున్న ఈ డిస్కషన్ కోలీవుడ్ ఫ్యాన్స్‌ని సూపర్ ఎగ్జైట్ చేస్తుంది.

# పవన్ డేట్ల కోసం దిల్ రాజు.. క్యూలో ఉన్నోళ్లకి షాక్ ఇస్తాడా?





పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఫుల్ బిజీ. రాజకీయాలు, సినిమాలు బ్యాలెన్స్ చేయడం మరింత కష్టమైంది. డేట్ల కోసం నిర్మాతలు క్యూ కడుతున్నారు. ఈ లిస్ట్ లో దిల్ రాజు కూడా ఉన్నారు. అయితే మిగతా వారిలా క్యూలో వెయిట్ చేయడం రాజు గారికి ఇష్టం లేనట్లుంది. అందుకే త్వరగా పని జరిపించుకోవడానికి ఒక బలమైన అస్త్రాన్ని సిద్ధం చేసుకున్నారు. అందరూ ఒక దారిలో వెళ్తుంటే, ఈ బడా నిర్మాత మాత్రం తన పని కోసం ఒక 'షార్ట్ కట్' వెతుక్కున్నారు. సాధారణంగా పవన్‌ను ఒప్పించడం ఇప్పట్లో అయ్యే పని కాదు. చేతిలో ఉన్న ప్రాజెక్టులు పూర్తవ్వడానికే రెండేళ్లు పడుతుంది. కానీ దిల్ రాజు మాత్రం ఈ గ్యాప్ లోనే దూరిపోవాలని చూస్తున్నారు. దానికోసం నేరుగా పవన్‌ను కాకుండా, పవన్ ఎవరి మాటైతే జవదాటరో.. ఆ వ్యక్తిని రంగంలోకి దించుతున్నారు. ఇక్కడే అసలు ట్విస్ట్ ఉంది. ఆ మధ్యవర్తి తలచుకుంటే అసాధ్యం కూడా సుసాధ్యం అవుతుందని రాజు గారి గట్టి నమ్మకం. ఆ వ్యక్తి మరెవరో కాదు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్. దిల్ రాజు నేరుగా త్రివిక్రమ్‌ను కలిసి ఈ బాధ్యత అప్పగించారట. పవన్‌తో సినిమా సెట్ చేసి పెట్టమని, తన దగ్గర ఉన్న దర్శకుల లిస్ట్ కూడా గురూజీ చేతిలో పెట్టారని టాక్. పవన్ కళ్యాణ్‌కు త్రివిక్రమ్ అంటే ఎంత ప్రత్యేకమో, ఆ బంధం ఎంత బలమైనదో ఇండస్ట్రీలో అందరికీ తెలిసిందే. పవన్ తనకు స్క్రిప్టుల బాధ్యతను పూర్తిగా త్రివిక్రమ్‌కే వదిలేశారు. వాస్తవానికి మైత్రీ మూవీ మేకర్స్, కేవీఎన్ ప్రొడక్షన్స్, రామ్ తాళ్లూరి వంటి సంస్థలకు పవన్ ఎప్పుడో కమిట్ అయ్యారు. 2027 వరకు డైరీ ఫుల్. కానీ త్రివిక్రమ్ కనుక సీరియస్ గా తీసుకుంటే సీన్ మొత్తం మారిపోతుంది. గురూజీ సూచన మేరకు పవన్ తన లైనప్ మార్చుకుని, దిల్ రాజు ప్రాజెక్ట్‌ను ముందుకు తెచ్చే అవకాశం ఉందని దిల్ రాజు గట్టి నమ్మకంతో ఉన్నారు.

అలా జరిగితే మిగతా నిర్మాతలకు అది బిగ్ షాక్‌గా మారవచ్చు. ప్రస్తుతం ఈ వ్యవహారం అంతా చర్చల దశలోనే ఉంది. దిల్ రాజు ప్రపోజల్‌కు పవన్ పాజిటివ్ గానే ఉన్నా, ఫైనల్ డెసిషన్ మాత్రం త్రివిక్రమ్ తీసుకుంటారని అర్థమవుతోంది. కథ, దర్శకుడి ఎంపిక అంతా త్రివిక్రమ్ కనుసన్నల్లోనే జరగనుంది. ఇది వర్కవుట్ అయితే క్యూలో ఉన్న మిగతా నిర్మాతలకు గట్టి షాక్ తగిలినట్లే. సో.. దిల్ రాజు వేసిన ఈ మాస్టర్ ప్లాన్ ఫలిస్తుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. డిప్యూటీ సీఎంగా బిజీగా ఉన్న జనసేనానిని త్రివిక్రమ్ ఎలా ఒప్పిస్తారో, రాజు గారి కోరికను ఎలా నెరవేరుస్తారో చూడాలి. అంతా అనుకున్నట్లు జరిగితే త్వరలోనే ఒక క్రేజీ న్యూస్ వినొచ్చు.

# స్పిరిట్ లీక్.. సందీప్ వంగ హ్యాపీ..?




యానిమల్ తర్వాత సందీప్ వంగ డైరెక్ట్ చేస్తున్న సినిమా స్పిరిట్. రెబల్ స్టార్ ప్రభాస్ తో సందీప్ చేస్తున్న ఈ మూవీపై రెబల్ ఫ్యాన్స్ సూపర్ ఎగ్జైటెడ్‌గా ఉన్నారు. సినిమా గురించి రీసెంట్‌గా వచ్చిన ఫస్ట్ సౌండ్ స్టోరీ రెస్పాన్స్ అదిరిపోయింది. సినిమాలో ప్రభాస్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించబోతున్నాడు. ఐతే ప్రభాస్ స్పిరిట్ సినిమా హైదరాబాద్‌లో జరుగుతుంది. కోటి పరిసర ప్రాంతాల్లో షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా షూటింగ్ నుంచి ప్రభాస్ లుక్ లీక్ అయ్యింది. సెట్‌లో ప్రభాస్, సందీప్ వంగ మాట్లాడుతున్న వీడియో.. సెట్‌లో ప్రభాస్, సందీప్ వంగ మాట్లాడుతున్న వీడియో బయటకు వచ్చింది. ఆ లీకైన వీడియోలో ప్రభాస్ పోలీస్ డ్రెస్‌లో ఉన్నాడు. ఇది చూసి రెబల్ స్టార్ ఫ్యాన్స్ సూపర్ హ్యాపీగా ఉన్నారు. ఐతే స్పిరిట్ షూటింగ్ రీసెంట్ గానే మొదలైంది. మరి షూటింగ్ నుంచి లీక్స్ జరగకుండా చేయాల్సిన బాధ్యత డైరెక్టర్ మీద ఉంటుంది. ఐతే సందీప్ వంగ మాత్రం స్పిరిట్ వీడియో లీక్‌పై అంత సీరియస్‌గా లేరని టాక్. లీక్ అయితే అయ్యింది అందులో మ్యాటర్ ఏముంది అన్నట్టుగా చెప్పాడట. ఓ విధంగా స్పిరిట్ గురించి ఈ లీకైన వీడియో ద్వారా సోషల్ మీడియాలో ఇంకాస్త డిస్కషన్ జరుగుతుందని భావిస్తున్నారట సందీప్ వంగ. స్టార్ సినిమాకు ఇలాంటి లీక్స్ కాస్త ఎఫెక్ట్ చూపిస్తాయి. ఐతే అది సందీప్ వంగ సినిమా కాబట్టి ఆ లీక్ అయిన వీడియో వల్ల ఏమంత ఇంపాక్ట్ ఉండదని అంటున్నారు. ప్రభాస్ స్పిరిట్ 2027 లో రిలీజ్.. స్పిరిట్ సినిమా విషయానికి వస్తే ఈ సినిమాలో ప్రభాస్ అసలు సిసలు యాక్షన్ చూపిస్తా అంటున్నాడు సందీప్ వంగ. ప్రకాష్ రాజ్‌తో పాటు సౌత్ కొరియన్ డాన్ లీని కూడా తీసుకొస్తాడన్న చర్చ జరుగుతుంది. సినిమాలో యానిమల్ బ్యూటీ త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తుంది. ప్రభాస్ స్పిరిట్ సినిమాను 2027 లో రిలీజ్ చేసేలా సందీప్ వంగ ప్రయత్నిస్తున్నారు.

ప్రభాస్ స్పిరిట్‌తో పాటు హనుతో ఫౌజీ కూడా చేస్తున్నాడు. మారుతి డైరెక్షన్‌లో చేసిన రాజా సాబ్ 2026 సంక్రాంతి రిలీజ్‌కి రెడీ అవుతుంది. నెక్స్ట్ ఇయర్ సెకండ్ హాఫ్‌లోనే ఫౌజీ కూడా రిలీజ్ చేసే ప్లాన్ ఉందని తెలుస్తుంది. స్పిరిట్ సినిమాను సందీప్ వంగ తన మార్క్ యాక్షన్ మూవీగా ఒక డిఫరెంట్ సెటప్‌లో ప్లాన్ చేస్తున్నారు. ఐతే సెట్స్ మీదకు వెళ్లిన వెంటనే స్పిరిట్ వీడియో లీక్‌పై ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు. ఈ లీక్స్ సినిమాపై ఉన్న బజ్‌ని తగ్గించేలా చేస్తాయి. అందుకే ఈ లీక్‌తో మేకర్స్ షూటింగ్ స్పాట్‌ని మరింత కట్టుదిట్టం చేయనున్నారు.

# సుక్కు యూనివర్స్.. పుష్ప రాజ్‌తో చరణ్ కలిస్తే..?



ఇప్పుడు ప్రతి ఒక్కరు సినిమాటిక్ యూనివర్స్‌తో హంగామా చేస్తున్నారు. అలాంటిది ఒకటి మన పాన్ ఇండియా డైరెక్టర్ సుకుమార్ కూడా చేస్తే చూడాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. సుకుమార్ డైరెక్షన్‌లో అల్లు అర్జున్ చేసిన పుష్ప సినిమా చేసిన అద్భుతాలు తెలిసిందే. నేషనల్ లెవెల్‌లో పుష్ప రాజ్ పూనకాలు బాక్సాఫీస్‌ని షేక్ చేశాయి. సుకుమార్ కూడా ఈ రేంజ్ సక్సెస్‌ని అసలు ఊహించలేదు. ఇక పుష్ప 2 తోనే ముగిస్తాడు అనుకున్న సుకుమార్ పార్ట్ 3 కూడా పెట్టాడు. పుష్ప 3 రాంపేజ్ కూడా నెక్స్ట్ లెవెల్‌లో ఉండబోతుందని తెలుస్తుంది. ఐతే పుష్ప 3 కన్నా ముందు రామ్ చరణ్‌తో సినిమా ఫిక్స్ చేసుకున్నాడు సుకుమార్. చరణ్‌తో రంగస్థలం తర్వాత చేస్తున్న సినిమా కాబట్టి ఈ ప్రాజెక్ట్‌పై నెక్స్ట్ లెవెల్ బజ్ ఉంది. ఐతే చరణ్‌తో సుకుమార్ చేసే సినిమా పుష్ప యూనివర్స్‌లో చేస్తే ఎలా ఉంటుంది అనే డిస్కషన్ నెటిజెన్స్‌లో మొదలైంది. పుష్ప యూనివర్స్ అందులోనూ చరణ్ జస్ట్ ఇమాజిన్ చేస్తేనే ఒక రేంజ్ హై ఇస్తుంది. ఈ ఆలోచన సుకుమార్‌కి వస్తే ఎలా ఉంటుందన్న చర్చ నడుస్తుంది. అటు ఓ పక్క పుష్ప రాజ్‌గా అల్లు అర్జున్‌ని మ్యాచ్ చేసేలా చరణ్ క్యారెక్టర్ రాసుకుని చరణ్ సినిమా చివర్లో పుష్ప రాంపేజ్‌కి లీడ్ ఇస్తే పుష్ప 3లో అల్లు అర్జున్, చరణ్ నటించేలా కథ రాస్తే మాత్రం ఒక్క రికార్డ్ కూడా వదలకుండా రచ్చ రచ్చ చేస్తారు. అటు గ్లోబల్, ఇటు ఐకాన్ స్టార్ ఫ్యాన్స్ అంతా కూడా ఈ కాంబో సినిమా అంటే ఒక రేంజ్ హైప్ తెస్తారు. ఆర్ఆర్ఆర్‌తో చరణ్, ఎన్టీఆర్ కాంబినేషన్‌నే సెట్ చేశాడు రాజమౌళి. అలాంటిది సుకుమార్ తలచుకుంటే చరణ్, అల్లు అర్జున్ ని కలపి సినిమా తీయలేడా అన్న డిస్కషన్ మొదలైంది. ఏది ఏమైనా ఇది జస్ట్ ఒక రూమర్‌లా అనిపిస్తున్నా కూడా ఇలా జరిగితే మాత్రం వెండితెర మీద అల్లు అర్జున్, చరణ్ విధ్వంసం ఒక రేంజ్‌లో ఉంటుందని చెప్పొచ్చు. సుకుమార్ టీంలో ఎవరైనా ఇలాంటి ఒక థాట్‌ని ఆయన ముందు ఉంచితే తప్పకుండా ఫ్యాన్స్‌కి పండగ అన్నట్టే అని చెప్పొచ్చు. పుష్ప యూనివర్స్‌లోకి చరణ్ వస్తాడా.. చరణ్‌తో యూనివర్స్ స్టార్ట్ చేసి అందులో పుష్పని తెస్తాడా అన్నది తెలియదు కానీ సుకుమార్ ఇలా తన సినిమాటిక్ యూనివర్స్‌ని ప్లాన్ చేస్తే మాత్రం బాక్సాఫీస్ షేక్ అవ్వడం కాదు రికార్డుల మోత మోగిపోతుందని చెప్పొచ్చు.

# 2వ వార్డులో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



**భీమిలి, (రాజధాని వార్తలు):** భీమిలి నియోజకవర్గం కన్వీనర్ మజ్జి శ్రీనివాసరావు చిన్న శ్రీను పిలుపు మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జివిఎంసి 2వ వార్డు అధ్యక్షులు చిల్ల భాస్కర్ రెడ్డి, కొయ్య వెంకట లక్ష్మి, నమ్మి సత్తిబాబు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ 2వ వార్డు సంత పేట గొల్ల వీధిలో మొదలుపెట్టారు. పేద విద్యార్థులకు కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయలకు నిరసనగా కోటి సంతకాల సేకరణ చేసి వైసీపీ గౌరవ గవర్నర్‌కి అందచేసి ప్రైవేటీకరణ ఆపాలంటూ పేద విద్యార్థులకు న్యాయం చేయాలని వినతి పత్రం ఇవ్వడానికి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అక్కరమాని మంగ రాజు, జీరు వెంకటరెడ్డి, బింగి హరి కిరణ్ రెడ్డి, చిప్పాడ వెంకటేష్, చెట్ల ఎల్లయ్య రెడ్డి, నమ్మి మాధవ, సీరపు శ్రీరాములు,, జీరు చిన రమణ, సరగడ శివాంజనేయ రెడ్డి, సీరపు నర్సింగ రావు, బుజ్జి, మహేష్, చిల్ల సూరిబాబు, మారపోల అప్పల స్వామి, కె.శ్రీను, కె.నర్సింగరావు, కోమటి శ్రీను, బొట్ట సూరిబాబు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు






**గజపతినగరం, (రాజధాని వార్తలు):** మండలంలోని దావలపేట, బూడిపేట గ్రామాలలో ప్రత్యేక జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వారం రోజుల క్యాంపులో భాగంగా పలు సేవా కార్యక్రమాలు జరిగాయి. బూడిపేట గ్రామంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉదయం ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు జిఎస్టి 2.0 అవగాహన ర్యాలీ నిర్వహించి వ్యాపారులకు ప్రజలకు కలిగే సౌకర్యాలను ప్రయోజనాలను వివరించారు. ఈ ర్యాలీలో వాలంటీర్లు స్లోగన్లను నినాదం చేస్తూ గ్రామ ప్రజల్లో ఆరోగ్య అవగాహనను పెంపొందించారు. అదేవిధంగా ధావాల పేట గ్రామంలో ఉదయం ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ వి.భాను ప్రసాద్ రావు ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మధ్యాహ్నం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ర్యాలీ నిర్వహించి జాతి ఐక్యతకు ఆయన చేసిన కృషిని గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు.

# మండల సురేష్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

## - ఛలో మెడికల్ కాలేజీ ఉద్యమానికి కొనసాగింపుగా కోటి సంతకాల కార్యక్రమం : మండల నాయకులు మండల సురేష్






**పురిటిపెంట/ గజపతినగరం, (రాజధాని వార్తలు):** మండల నాయకులు మండల సురేష్ ఆధ్వర్యంలో పురిటిపెంట గ్రామంలో సోమవారం నాడు కోటి సంతకాల సేకరణలో భాగంగా సంతకాల సేకరణ జరిగింది.

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరే కిస్తూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు గజపతి నగరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, పార్టీ సీనియర్ నాయకులు బొత్స అప్పలనరసయ్య ఆదేశాలకు అనుగుణంగా మండల నాయకులు మండల సురేష్ ఆధ్వర్యంలో పురిటిపెంట గ్రామంలో గల మామిడిబంధ కాలనీ, సంత తోట, షరాబుల కాలనీ, పాత రోడ్డు ప్రాంతాలలో కోటి సంతకాల కార్యక్రమం ఉద్యమ స్ఫూర్తితో సాగింది. ఈ సందర్భంగా మండల నాయకులు మండల సురేష్, జడ్పిటిసి గార తవుడు మాట్లాడుతూ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ వలన కలిగే నష్టాలను వివరించారు.వైద్య విద్యను అభ్యసించి పేద ప్రజలకు వైద్య సేవలు చేరువ చేయాలనే పేద విద్యార్థుల స్వప్నాన్ని కూటమి ప్రభుత్వం కల్ల చేస్తుందని అన్నారు. ఇప్పటికే చలో మెడికల్ కాలేజీ ఉద్యమం నిర్వహించగా, దానికి కొనసాగింపుగా కోటి సంతకాల కార్యక్రమం గ్రామ గ్రామాన ఉత్సాహంగా సాగుతుందని మండల సురేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, గోవింద, శ్రీను, ఆదాడ గోపి, రాజు, ప్రసన్న తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 3వ వార్డులో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



**భీమునిపట్నం, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన సాగుతుందని ప్రజలందరూ సంతోషంగా జీవించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల పరిశీ లకులు గంటా నూకరాజు అన్నారు. భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశానుసారం భీమిలి జోన్ 3వ డివిజన్లో గంటా నూకరాజు సమక్షంలో ఎన్టీఆర్ సామాజిక ఫింఛన్లు పంపిణీ చేసారు. బోయవీధి, ఎగువపేట, గొల్లల పాలెం, తోటవీధి, రెల్లివీధి, అప్పికొండ వీధి, నేరళ్లవలస కాలనీ, కృష్ణాకోలనీలో జరిగిన కార్యక్రమంలో ఫింఛన్లు పంపిణీ చేసిన అనంతరం గంటా నూకరాజు మాట్లాడుతూ పేద ప్రజల కన్నీళ్లు తుడవడమే ధ్యేయంగా కూటమి సర్కార్ పనిచేస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని అన్నారు. భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 3వ వార్డు అభివృద్ధి పథంలో పయనిస్తుందని ప్రతీ గ్రామంలో, వార్డులో గంటా మార్క్ అభివృద్ధిని ప్రజలు చూస్తున్నారని గంటా నూకరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కార్యాలయం నుండి ఎపిడి దొర, డానియల్, భవాని, తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, వాడమొదలు సత్యారావు, కొక్కిరి అప్పన్న, సంకురుభుక్త జోగారావు, కాసరపు ఎల్లాజీ, శీరపు మహేష్ రెడ్డి, జలగడుగుల మురళి, గూడుపు రాజు, వియ్యపు పోతురాజు, నెక్కెళ్ళ వెంకటరావు, నొల్లి రమణ, బొడ్డు రమేష్, పైడిపల్లి నర్సింగరావు, పుక్కళ్ళ లక్ష్మీ కుమారి, అల్లిపిల్లి సతీష్, వియ్యపు నాయుడు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

## - భద్రాచలం పంచాయతీని అభివృద్ధి చేయటంతో పాటు అంబేద్కర్ భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తా - అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం మూడు రోజులపాటు నిరాహార దీక్ష చేసి నిధులు సాధించా - చిత్తశుద్ధిలేని పార్టీల వల్ల పనులు నిలిచిపోయాయి - అవకాశం ఇవ్వండి పనులు పూర్తి చేసి చూపిస్తా సర్పంచ్ అభ్యర్థి ఓనం ప్రదీప్ కుమార్ హామీ



**భద్రాచలం, (రాజధాని వార్తలు):** భద్రాచలం పట్టణంలోని భగవాన్దాస్ కాలనీలో గత 25 సంవత్సరాల నుండి ఎటువంటి పురోగతి లేకుండా పడి ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని ఒక్క సంవత్సరంలో పూర్తిచేసి భద్రాచలం ప్రజలకు అందజేస్తానని భద్రాచలం స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి ఓనం ప్రదీప్ కుమార్ హామీ ఇచ్చారు సుమారు 25 సంవత్సరాల క్రితం నుండి ఖాళీగా ఉన్న స్థలంలో సున్నం రాజయ్య భద్రాచలం శాసనసభ్యులు ఉన్న సమయంలో పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ ప్రాంతంలో తాను అల్లాడి పౌలు రాజ్ కొంతమంది మిత్రులతో కలిసి మూడు రోజులపాటు నిరాహార దీక్ష చేసి సున్నం రాజయ్యకు వినతి పత్రం అందించడం జరిగిందని దానికి స్పందించిన సున్నం రాజయ్య అసెంబ్లీలో ప్రస్తావించి అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ కోసం నిధులు ఏర్పాటు చేసి అందించడం జరిగింది అయితే అప్పటినుండి అనేకమైన ఆటుపోట్లు వలన అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయి ఉండడం బాధాకరమని తెలియజేశారు అనేకమంది అంబేద్కర్ అభిమానులు ఎన్ని వినతి పత్రాలు ఇచ్చిన స్పందించడం లేదని ఈ విషయంలో బాధాకరంగా ఉందని తెలియజేశారు. ఈ విషయంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను కాబట్టి నాకు సహకరించినట్లయితే అంబేద్కర్ హాల్ పూర్తిచేసే బాధ్యత నాది అని హామీ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు అందరూ తప్పక ఓటు వేయండి కానీ నాకు ఒక్క అవకాశం ఇవ్వమని మీరు కోరినట్లుగా అంబేద్కర్ హాల్ని పూర్తి చేసి చూపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# "నారాయణమూర్తి రాజు" చేతుల మీదుగా ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చినకాద/ దత్తిరాజేరు/గజపతినగరం, (రాజధాని వార్తలు):** మండలంలోని చినకాద గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దత్తి రాజేరు మండల టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ నారాయణ మూర్తి రాజు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వలన రైతులు తాము పండించిన పంటను సులభంగా విక్రయించుకోవడానికి అవకాశం కలిగిందని శిరువూరి నారాయణ మూర్తి రాజు అన్నారు.అదేవిధంగా ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయిస్తున్న సాధారణ ధాన్యం రకానికి క్వింటాలకు 2,369/-, గ్రేడ్ - ఏ రకానికి క్వింటాలకు 2389/- చెల్లించడం జరుగుతుందని శిరువూరి అన్నారు. ధాన్యం కొనుగోలు జరిగిన 48 గంటలలోపే రైతుల బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేయడం జరుగుతుందని నారాయణ మూర్తి రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో కన్నాం సర్పంచ్ చుక్క సన్యాసినాయుడు, టిడిపి పార్టీ అధ్యక్షులు బైరెడ్డి గణేష్, గ్రామ ఉపసర్పంచ్ ధూళి సూర్యారావు, అగ్రికల్చరల్ అసిస్టెంట్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


# ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన ఏర్పరుచుకోవాలి : మేజిస్ట్రేట్ ఏ.విజయ్ రాజ్ కుమార్




**గజపతినగరం, (రాజధాని వార్తలు):** సమాజంలో ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన ఏర్పరచుకోవాలని స్థానిక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ.విజయ్ రాజ్ కుమార్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక కోర్టు ఆవరణంలో సోమవారం న్యాయ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అంతకుముందు స్థానిక కోర్టు నుంచి జాతీయ రహదారి మీదగా న్యాయ అవగాహనపై ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చట్టాలపై అవగాహన కలిగి ఉండడం వల్ల అన్యాయాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గండి విద్యాసాగర్, జెర్రిపోతుల జగదీష్, సాయి శేఖర్, శీరవాసు, బొండపల్లి ఎస్.ఐ యు.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ ఆడిట్, ఆడిట్‌లో సంతృప్తి స్థాయి పెరగాలి

## - మ్యుటేషన్ల దరఖాస్తుల తిరస్కరణలు ఆర్డీవోలు విచారించాలి : జిల్లా కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి





**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఫిర్యాదుదారుల్లో సంతృప్తి స్థాయి పెరిగేందుకు కృషి చేయాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ వినతులపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతా ఆడిట్ అధికారులందరూ పిజిఆర్ఎస్‌కు విధిగా హాజరు కావాలని తెలిపారు. రెవిన్యూ శాఖకు సంబంధించి మ్యూటేషన్లపై ఎక్కువగా ఫిర్యాదులు అందుతున్నాయని అందువలన మండల ప్రత్యేకాధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రత్యేకాధికారులు రెవిన్యూ శాఖకు సంబంధించి అవగాహన పెంచుకోవాలని అన్నారు. మ్యూటేషన్ల కొరకు పత్రాలు అప్లోడ్ చేయుటలో డిజిటల్ అసిస్టెంట్లకు వారం రోజులపాటు శిక్షణ ఇప్పించాలని ఆర్డీవోలను ఆదేశించారు. అర్జీదారులతో మండల ప్రత్యేకాధికారులు స్వయంగా మాట్లాడి ఫిర్యాదు దారునికి స్పష్టమైన సమాచారం ఇవ్వాలని అన్నారు. మండల స్థాయి అధికారులు సచివాలయాలను సందర్శించాలన్నారు.

అదేవిధంగా మండల ప్రత్యేకాధికారులు కూడా వారంలో నాలుగు సచివాలయాలను సందర్శించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ సేధుమాధవన్, ప్రత్యేక ఉప కలెక్టర్ మురళి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పింఛన్లను పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదే

## - ఉద్యాన పంటలవైపు దృష్టి సారించాలి - పెదమానాపురంలో పింఛన్ల పంపిణీ : రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్









**దత్తి రాజేరు/ గజపతినగరం, (రాజధాని వార్తలు):** పింఛన్లను రూ.4 వేలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయు డిదేనని రాష్ట్ర చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు, పేదరిక నిర్మూలన, ఎన్నారై సాధికారతా సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. దత్తిరాజేరు మండలం పెదమానాపురంలో ఎన్టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీని ఆయన సోమవారం ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి పింఛన్ మొత్తాన్ని అందజేశారు. గ్రామస్తులతో మమేకమై, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ, పేదల సమస్యలను అర్థం చేసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సామాజిక పింఛన్లను రూ.వెయ్యి నుంచి రూ.2 వేలకు, ఆ తరువాత రూ.3 వేల నుంచి ఒకేసారి రూ.4 వేలకు పెంచి వారిని ఆదుకున్నారని చెప్పారు. గత ప్రభుత్వ హాయాంలో పింఛన్‌ను రూ.2 వేలు నుంచి రూ.3వేలకు పెంచ డానికి ఐదేళు పట్టిందని అన్నారు. పేదల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉండేది టిడిపి ప్రభుత్వమేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా, అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగుతోందని చెప్పారు. తప్పుదోవ పట్టించిన వ్యవస్థను ముఖ్యమంత్రి తన అపార అనుభవంతో గాడిన పెడు తున్నారని అన్నారు. నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తున్నామని చెప్పారు. 20 లక్షల ఉద్యోగాలను కల్పించేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కలిసి నడవాలని కోరారు. ఎంత ధాన్యం పండించినా కొనడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని, అయితే వరిపంట వల్ల పెద్దగా గిట్టుబాటు కావడం లేదని చెప్పారు. అందువల్ల ఉద్యాన పంటల వైపు దృష్టి సారించాలని మంత్రి కోరారు.

ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ పిడి శ్రీనివాస్ పాణి, ప్రత్యేకాధికారి టి.విమలారాణి, ఎం.పి.డి.ఓ రవికిషోర్, స్థానిక అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# ‘మానే’పట్ల స్థానికులు సానుకూలం ...!

## - వివాదరహితుడు, పట్టణ అభివృద్ధి కాముకుడు - అన్ని వర్గాల ప్రజలకు హితుడు - మచ్చలేని ఉద్యమ నేత - వేలెత్తి చూపించలేని వైనం - అందుకే స్థానికులు ‘మానే’ వైపే

**భద్రాచలం, (రాజధాని వార్తలు):** భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికలు దాదాపు 12 ఏళ్ల తర్వాత జరుగుతుండటంతో స్థానికుల్లో హర్షాతిరేకం వ్యక్తం అవుతోంది. అయితే ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్, సిపిఎం, గోండ్వానా దండకారణ్య పార్టీ కూటమిగా ఏర్పడ్డాయి. సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ తరఫున బరిలో నిలిచిన మానే రామకృష్ణ పట్ల స్థానికులు సానుకూలంగా ఉన్నట్లు అవగతం అవుతోంది. వీఆర్వోగా గతంలో పనిచేసి ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి మానే రామకృష్ణ తెలంగాణ ఉద్యమ పార్టీ బిఆర్ఎస్ తరఫున 2014లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. అనంతరం రెండుసార్లు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తనకు టికెట్ రాకపోయినప్పటికీ పార్టీని మాత్రం వీడలేదు. పార్టీని అంటిపెట్టుకొని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సఫలీకృతులయ్యారు. భద్రాచలం పట్టణంలో మానేకు మంచి పేరే ఉంది. గిరిజనేతరులు ఈ పట్టణంలో అత్యధిక సంఖ్యలో ఉన్నారు. వీరందరికీ మానే నాయకత్వంపై సంపూర్ణ విశ్వాసం ఉంది. అందరితోనూ కలిసి ఉండటం, ఎటువంటి రిమార్కు కూడా తనపై లేకపోవటం మానేకు ఈ ఎన్నికల్లో కలిసొచ్చే అంశంగా చెప్పుకోవచ్చు. మానే చక్కని వ్యక్తిత్వమే ఈ ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజల సంపూర్ణ మద్దతు లభిస్తుందని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. హంగు ఆర్భాటం లేకుండా మానే నడవడిక, జీవన విధానం స్థానికులను ఆకట్టుకుంటోంది. ఎటువంటి వివాదాల్లో కూడా మానే తలదూర్చలేదు. భద్రాచలం గ్రామపంచాయతీ సర్పంచ్ కూర్చి మానేకే ఆనుతుందని, హుందా వస్తుందని పలువురు మానే వైపే చూస్తున్నట్లు తెలుస్తోంది. పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలతో మానేకు సత్సంబంధాలు ఉండటం కూడా కలిసి వచ్చే అంశంగా పలువురు భావిస్తున్నారు. మానే రామకృష్ణ సర్పంచ్‌గా గెలిస్తే పట్టణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దటం హాయ్ ఏమన్నా ప్రచారం స్థానికంగా జరుగుతోంది. రాజకీయాలకతీతంగా ‘మానే’ను గెలిపించుకోవడానికి పట్టణ పెద్దలు, అన్ని వర్గాల ప్రజలు సంసిద్ధంగా ఉన్నట్లు జరుగుతున్న పరిణామాలను బట్టి అవగతం అవుతోంది.



# అయితము వారి వసుధైక కుటుంబం - 235 మంది సభ్యుల సందడి



**గజపతినగరం/ విజయనగరం, విజయనగరం, (రాజధాని వార్తలు):** ‘వసుదైక కుటుంబం’ అనే భావనను ఆచరణలో చూపిస్తూ, ఒకే వంశానికి చెందిన కుటుంబ సభ్యులు ప్రతి సంవ త్సరం ఒకేచోట ఏకమై ఆనందోత్సవాలు చేసుకోవడం ఆ కుటుం బం ఎన్నో ఏళ్లగా కొనసాగిస్తున్న సంప్రదాయం. అలాంటి సాంప్ర దాయం జిల్లాలోని కొత్తవలస మండలం మంగలపాలెం గ్రామంలో ఆవిష్కృతమైంది. తాత-ముత్తాతల కాలం నుంచి వంశపారంపర్యంగా వస్తున్న ఈ ఆచారం ప్రతిసారీ కొత్త ఉత్సాహాన్ని నింపుకుంటూ ముందుకు సాగుతుంది. అయితంశెట్టి పెదపోలయ్య కుటుంబం. పెదపోలయ్యకు నలుగురు కుమార్తెలు, ముగ్గురు కొడుకులు. ఈ కుటుంబ కుటుంబమే ఇప్పుడు వట వృక్షం అయింది. ఈ కుటుంబంలోని సన్యాసిరావు ఆదివారం ప్రత్యేక వనభోజనాల కోసం కొత్తవలస మండలంలోని మంగళ పాలెంలోనీ ఓ తోటలో కుటుంబ సభ్యులంతా ఒకచోట కలుసుకున్నారు. చిన్నాన్న, పెద్దనాన్న నుంచి చిన్న పిల్లల వరకు మొత్తం 235 మంది సభ్యులు పాల్గొని వేడుకను పండగలా మార్చేశారు. పచ్చని ప్రకృతిచెంత ఏర్పాటు చేసిన ఈ వనభోజనాల్లో ప్రతీ కోణం సందడితో కళకళలాడింది. పెద్దలు పాత జ్ఞాపకాలను పంచుకోగా, యువత క్రీడా పోటీలతో సందడి చేశారు. పిల్లలు ఆటపాటలతో వాతావరణాన్ని మరింత ఉల్లాసంగా మార్చారు. సంప్రదాయ వంటకాల సువాసన, కుటుంబ సభ్యుల నవ్వులు, మమకారంతో ఆ రోజంతా ఒక పండగలా గడిచింది. కుటుంబ ఐక్యతకు, అనుబంధాలకు ప్రతీకగా నిలిచే ఈ వార్షిక ఉత్సవం భవిష్యత్తు తరాలకూ ఆదర్శంగా నిలిచేలా కనిపిస్తోంది. ఏదైనా ఇలాంటి సాంప్రదాయం ప్రస్తుత కాలంలో కొనసాగించడం గొప్పగా చెప్పుకోక తప్పదు.

# ఎయిడ్స్‌పట్ల అవగాహన కల్పించాలి - పట్టణంలో భారీ ర్యాలీ : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి








**విజయనగరం, (రాజధాని వార్తలు):** హెచ్ఐవి, ఎయిడ్స్ పట్ల విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి సూచించారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద అవగాహనా ర్యాలీని సోమవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. స్థానిక ఐఎంఏ భవనం వరకు ఈ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండేందుకు నిరంతరం అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఎయిడ్స్ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా అవగాహన కల్పించాలని సూచించారు. ఎయిడ్స్, హెచ్ఐవి వ్యాధిగ్రస్తులపట్ల వివక్షత చూపించకూడదని, వారు కూడా సమాజంలో భాగమేనని అన్నారు. దీనికోసమే ప్రతీఏటా డిసెంబరు 1న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి, డిఎల్ఎస్ఏ సెక్రటరీ ఎ.కృష్ణప్రసాద్, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఎస్.జీవనరాణి, జిల్లా ఎయిడ్స్ నియంత్రాణాధికారిణి డాక్టర్ కె.రాణి, సెట్విజ్ సిఈఓ వి.విశ్వేశ్వర్రావు, రెడ్‌క్రాస్ ఛైర్మన్ కెఆర్‌డి ప్రసాద్, వైద్యాధికారులు, వివిధ సంస్థల ప్రతినిధులు, నర్సింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించిన వైద్య ఆరోగ్య సిబ్బంది





**మక్కువ, (రాజధాని వార్తలు):** మక్కువలో జూనియర్ కాలేజ్ విద్యార్థులకు వైద్య సిబ్బంది హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. మక్కువ పిహెచ్సి డాక్టర్ ఎల్ శివాజీ నాయుడు ఈ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు అలాగే ఎయిడ్స్ సోకిన వ్యక్తి నుంచి వ్యక్తికి ఏ విధంగా సంక్రమిస్తుందో తెలియజేశారు.

హెచ్ఐవి ఎయిడ్స్ గురించి అవగాహన చేసుకుని తగిన జాగ్రత్తలు తీసుకో వాలని అలాగే ఆరోగ్యకరమైన అలవాట్లను చేసుకొని దుర వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. మత్తు మందులకు బానిసలు కాకుండా ఆరోగ్యకరమైన అలవా ట్లతో ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందాలని తద్వారా ఆరోగ్య వంతమైన సమాజం ఏర్పాటు జరుగుతుంది.

విద్యార్థులను ఉద్దే శించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ మంజుల వీణ మరియు కాలేజీ సిబ్బంది అలాగే ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# అధికార పార్టీకి కొమ్ము కాస్తున్న ఎన్నికల అధికారులు - బిఆర్ఎస్ పార్టీ ఆరోపణ



**భద్రాచలం, (రాజధాని వార్తలు):** భద్రాచలం గ్రామపంచాయతీ ఎన్నికల విషయంలో అధికార పార్టీకి స్థానిక ఎన్నికల అధికారులు కొమ్ముకాస్తున్నారని టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ ఆరోపించారు. సర్పంచ్ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన వ్యక్తి ఎన్నికల్లో పోటీ చేసేందుకు నిబంధనలు అనుసరించి అనర్హుడైనప్పటికీ ట్రస్టీ నీలో అతని పేరు తొలగించకుండా అధికార పార్టీ ఒత్తిల్లకు ఎన్నికల అధికారులు తలవంచటం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల నిబంధనలను ఎందుకు తుంగలో తొక్కారని ఆయన ఆరోపించారు. ఇందుకు సంబంధించి ఫిర్యాదు చేసినప్ప టికీ కనీసం పట్టించుకోకపోవడం విడ్డూరమని ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు. ఎన్నికల నిర్వహణకు తాము సహకరిస్తూ ఉంటే ఎన్నికల అధికారులు ఈ రకంగా అధికా ర పార్టీకి వత్తాసు పలకటం, అనర్హులను సమర్ధించటం ప్రజా స్వామ్య వ్యవస్థలో సబబు కాదని ఆయన హితవు పలికారు. కాంగ్రెసు, బిజెపి పార్టీలు రెండు ఒకటేనని డ్రామాలాడుతున్నాయని ఆయన దుయ్యబట్టారు.

# గ్రీన్ అంబాసిడర్ల బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలి : సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు వి.లక్ష్మి

**గజపతినగరం, (రాజధాని వార్తలు):** గ్రీన్ అంబాసిడర్ల బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో గ్రీన్ అంబాసిడర్లు సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు వి.లక్ష్మి మాట్లాడుతూ, పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. హెల్త్ అలవెన్స్ క్రింద 4000 రూపాయలు జీవోని అమలు చేయాలన్నారు. జిన్నాం పంచాయతీలో మూడు నెలలు, బంగారమ్మపేటలో ఐదు నెలలు, కాలం రాజుపేటలో మూడు నెలలు, రామన్నపేట ఐదు నెలల గ్రీన్ అంబాసిడర్లు జీతాలు చెల్లించాల్సి ఉందన్నారు. నెలలు తరబడి జీతాలు చెల్లించకపోతే వారి జీవన ఉపాధి ఎలా? అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు కే. రాము, కే.అప్పారావు, దినకరు, అప్పలస్వామి, సన్యాసి, ఆది నారాయణ, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.



# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానసందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎస్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వృద్ధాప్య వితంతు వికలాంగుల పెన్షన్లు అందజేత



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖ దక్షిణ నియోజకవర్గ స్థానిక 29వ వార్డులో ప్రకాశరావు పేట సచివాలయ పరిధిలో విశాఖ దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జి మరియు రాష్ట్ర ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతంరాజు సుధాకర్ మరియు వార్డు కార్పొరేటర్ వురికిటి నారాయణరావు చేతుల మీదుగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభం జరిగింది. ఈ సందర్భంగా సీతం రాజు సుధాకర్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టి అధోగతి పాలు చేసిందని తెలియజేస్తూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉన్నా ఇచ్చిన మాట తప్పకుండా మడమ తిప్పకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతినెల ఒకటవ తారీఖున అవ్వ తాతల మొహంలో చిరునవ్వులు చూడాలని ఉద్దేశంతో పెన్షన్లు పంపిణీ చేస్తున్నారని ఇటువంటి ముఖ్యమంత్రి ఇంకొక 20 ఏళ్లు ఉంటారని దేశంలోనే రాష్ట్ర ముఖచిత్రం మొదటి స్థానంలో అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కండిపల్లి సతీష్ కుమార్ ఉపాధ్యక్షులు చొల్లంగి శేఖర్ మహిళా అధ్యక్షురాలు పల్లా రాదాలక్ష్మి నియోజవర్గ నాయకులు లింగాల జగదీష్ మరియు బూత్ కన్వీనర్లు తెడ్లాపు రమేష్, కోన గౌతం, కిలాని కుమారి, పిల్లల గోవిందరాజు, ఆకుల సుమతి, సింహం బట్ల మూర్తి, ఉరికిటి రామా జానకి, జయంతి, షణ్ముఖ, సమ్మింగ దుర్గా, మరియు ప్రకాశ రావు పేట రామాలయ పెద్దలు పార్థసారథి క్లబ్ అధ్యక్షుడు కిరణ్ మరియు జీవీఎంసీ సచివాలయ సెక్రటరీలు లబ్ధిదారులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులతో పెట్టుకోవద్దు

**- దక్షిణ వైయస్ఆర్సీపీలోకి చేరిన 30వ వార్డు యువత - కూటమి ప్రభుత్వానికి వాసుపల్లి హెచ్చరిక**



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విద్యార్థులు యువతతో పెట్టుకుంటే రాజ్యాలే కూలిపోతాయని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ వాసుపల్లి గణేష్కుమార్ కూటమి ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. ఎన్నికల ముందు యువతకిచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆసీలమెట్ట కార్యాలయంలో సోమవారం 30వ వార్డు అధ్యక్షుడు దశమంతల మాణిక్యాలరావు, వార్డ్ స్టూడెంట్ సెల్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో దక్షిణ వైఎస్ఆర్సిపిలోకి ఆ వార్డు యువత పార్టీలో చేరారు. వాసుపల్లి గణేష్ కుమార్ వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ అమలు చేయలేని సూపర్ సిక్స్ను ఎరగా వేసి ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వానికి విద్యార్థులే తగిన గుణపాఠం చెబుతారన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి యువతను మోసం చేశారన్నారు. దాదాపు రెండేళ్లు గడుస్తున్నప్పటికీ ఒక రూపాయి కూడా చెల్లించలేదన్నారు. చంద్రబాబు ప్రభుత్వంపై యువత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఎన్నికల ముందు ప్రగల్భాలు పలికిన చంద్రబాబు పవన్ కళ్యాణ్ ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. పేద విద్యార్థులు.. వైద్య విద్యను అభ్యసించకుండా జగన్మోహన్ రెడ్డిపై ఉన్న కోపంతో 17 మెడికల్ కాలేజీలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమన్నారు. యువత ఎన్నికల ఇచ్చిన హామీలపై వారి తరఫున వైయస్సార్సీపి అండగా నిలుస్తుందని వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 30వ వార్డ్ ప్రెసిడెంట్ దస్మాంతుల మాణిక్యలరావు, స్టేట్ ఆర్టిఐ సెక్రటరీ దస్మాంతుల వేణుగోపాల్, జిల్లా ఆర్ టి ఐ ప్రెసిడెంట్ వడ్డది దిలీప్, జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్, జిల్లా ఎస్ సి సెల్ వైస్ ప్రెసిడెంట్ కోన శంకర్, సౌత్ యూత్ ప్రెసిడెంట్ తాడి రవితేజ, సౌత్ స్టూడెంట్ సెల్ ప్రెసిడెంట్ వి టి కృష్ణ కుమార్, జిల్లా మహిళా జనరల్ సెక్రటరీ నీలపు లక్ష్మి, బాలు, వార్డ్ బీసీ సెల్ ప్రెసిడెంట్ వేణు, 30వ వార్డు వైసిపి సీనియర్ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలు రీ-ఓపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలి

**- పీజీఆర్ఎస్లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**

**- వివిధ సమస్యలపై 237 వినతులు సమర్పించిన ప్రజలు**



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ఒకే సమస్యపై అర్జీలు రీ-ఓపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలి, వినతులకు నాణ్యమైన రీతిలో ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్కారం చూపాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ఫిర్యాదుదారులతో సంబంధిత అధికారి లేదా సిబ్బంది తప్పనిసరిగా ఫోన్ ద్వారా సంప్రదించాలని, తగిన విధంగా ఎండార్స్మెంట్ వేసి ఇవ్వాలని చెప్పారు. సోమవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో ఇన్చార్జి డీఆర్వో సత్తిబాబు, విశాఖపట్టణం ఆర్డీవో సుధాసాగర్లతో కలిసి ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఫిర్యాదుదారులు వివిధ సమస్యలపై 237 వినతులు అందజేశారు. వాటిలో రెవెన్యూ విభాగానికి చెందినవి 89, జీవీఎంసీ 67, పోలీస్ శాఖవి 15 ఉండగా, మరొక 69 ఇతర అంశాలకు చెందినవి ఉన్నాయి. దీనిలో భాగంగా కలెక్టర్ గత వారం జరిగిన పీజీఆర్ఎస్ పై సమీక్ష చేశారు. కాల్ సెంటర్ ఫీడ్ బ్యాక్ మరింత మెరుగు పడాలన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదు నమోదైన రెండు, మూడు రోజుల్లో ఆన్లైన్ లాగిన ఓపెన్లో పరిశీలించి తగిన చర్యలకు ఉపక్రమించాలని సూచించారు. రీఓపెన్ అవుతున్న వాటిపై ప్రత్యేకంగా ఆర్డీవో స్థాయి అధికారి పరిశీలించి నాణ్యమైన రీతిలో పరిష్కారం చూపాలని, ప్రత్యేక ఎండార్స్మెంట్ ఇవ్వాలని చెప్పారు.

# అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ నిత్యావసర సరుకులు పంపిణీ

**కాకినాడ రూరల్, (రాజధాని వార్తలు):** అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా రామన్నయ్యపేట, వంజనేయ స్వామి దేవాలయం వెనుక ప్రాంతంలో నివసిస్తున్న 20 మంది ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారికి వారానికి సరిపడిన నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షులు అలై. యాళ్ళ రత్నరావు మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సమాజంలో అవగాహన, నివారణ చర్యలు, హెచ్ఐవి, ఎయిడ్స్తో బాధ పడుతున్నవారికి సహాయం చేయడం ఎంతో ముఖ్యమన్నారు. క్లబ్ ఎక్స్టెన్షన్ చైర్మన్ అలై. దిలీప్ కుమార్ సధనాని మాట్లాడుతూ అలయన్స్ క్లబ్ ఎప్పుడూ సమాజ సేవలో ముందుండి పనిచేస్తోం దని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమ ఛైర్మన్ అలై. నిమ్మకాయల వెంకటేశ్వరరావు మాట్లా



డుతూ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులకు నిత్యావసర సరుకులు అందించడం ద్వారా వారికి ఎంతో ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఖజాంచి అలై. దామిశెట్టి శ్రీనివాసరావు, క్లబ్ వైస్ ప్రెసిడెంట్ అలై. యదవిల్లి మురళీధర్, అలై. ఎ.రత్నప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan